ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 18, ఆగష్టు 2022 16 పేజీలు



2లో...

## ప్రజా ప్రతినిధులమా.. లేక నక్సల్స్‌మా, టెర్రరిస్టులమా

- కాళేశ్వరం,దుమ్ముగూడెం,సీతారామా ప్రాజెక్టుల్లు భారీ అవినీతి
- టీఆర్ఎస్ తీరును ప్రజాక్షేత్రంలో తెల్చుకుంటాం : సీఎల్‌పి నాయకుడు భట్టి

# పతనానికి.. పరాకాష్ట

## 'రాజీ'కీయంలో కార్యకర్తలే పావులు

### అధికార పార్టీకి మాయని మచ్చగా కృష్ణయ్య హత్య

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం : ఒక కాకి చనిపోతే వంద కాకులు పోగవుతాయి. కానీ కారు పార్టీలో మాత్రం కాకులకున్న ఐక్యత కూడా కనిపించటం లేదు. ఖమ్మంరూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామ నడిబొడ్డున అధికార పార్టీకి చెందిన నేతను వేటకొడవళ్లతో వేటాడి చంపినా జిల్లా నాయకుల నోళ్లు పెగలకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. జిల్లా మంత్రి నుండి ఆ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులెవరూ ఆ కుటుంబాన్ని కనీసం పరామర్శించకపోవడం ఆ పార్టీ నేతలకే చెల్లింది. తమ్మినేని కృష్ణయ్యకు ప్రాణ హానీ ఉందని తెలిసినా ఆయనను కాపాడుకోవటానికి ఆ పార్టీ తరుపున ఎటువంటి ప్రయత్నాలు జరగకపోవడం యావత్ పార్టీ శ్రేణులను ఆలోచనలో పడవేసింది. కృష్ణయ్యను హతమార్చిన వారికి అధికార పార్టీలో ఒక వర్గానికి సన్నిహిత సంబంధాలు ఉండటం బహిరంగ రహస్యమే కాగా ఈ చీకటి స్నేహాలతో పార్టీ క్యాడర్ ప్రాణాలను పణంగా పెడుతున్న తీరు పతనానికి పరాకాష్టగా మారింది.

- వర్గపోరు సాక్షిగా నేతను కోల్పోయిన టీఆర్ఎస్
- ప్రాణహాని ఉందని తెలిసీ ఉలకని పలకని నేతలు
- నేతల చీకటి స్నేహాలకు తమ్మినేని కృష్ణయ్య బలి
- దారుణాన్ని ఖండించడానికీ పెగలని గొంతుకలు
- అధిష్టానం అలక్ష్యంతో జిల్లా నేతల పార్టీగా టీఆర్ఎస్
- పార్టీ నేతలపై విశ్వాసం కోల్పోతున్న క్యాడర్

తమ్మినేని కృష్ణయ్య అంతిమ యాత్ర దృశ్యం




2లో..

## పొంగులేటి రిసెప్షన్‌కు..

# పోటెత్తిన జనం





2లో...

కార్యక్రమానికి హాజరైన హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

- అంచనాలకు మించి హాజరైన అభిమానులు
- వీక్షకులను కనువిందు చేసిన ప్యాలెస్ సెట్టింగ్
- నోరూరించిన యాదమ్మ వంటకాలు
- వేడుకలో పండంటి బిడ్డకు జన్మనిచ్చిన గర్భిణీ

ప్రభాతవార్త, ఖమ్మం

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర తెరాస నాయకుడు పొంగులేటిశ్రీనివాసరెడ్డి, మాధురి దంపతుల ఏకైక కుమార్తె సప్ని రెడ్డి వివాహ రిసెప్షన్ బుధవారం ఎస్.ఆర్. గార్డెన్ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. పెద్దఎత్తున పొంగులేటి అభిమానులు





2లో..

# అధికారికంగా నో..నో..

- అక్రమ ఇసుక రవాణాకు సై అంటున్న అధికారులు
- ఇసుక ర్యాంపులు లేక ఇబ్బందులు పడుతున్న ట్రాక్టర్ యజమానులు
- ఈఎంఐలు చెల్లించలేక ఆర్థిక భారంతో సతమతం
- జీవనోపాధిని కోల్పోతున్న వైనం...
- అధికార పార్టీ వారికే అగ్రతాంబూలం..?
- 'జలగం' హయాంలో పార్టీలకు అతీతంగా ర్యాంపుల నిర్వహణ

పాల్వంచ, ప్రభాతవార్త:

"వడ్డించేవాడు మనోడైతే... బంతిలో చివరన కూర్చున్నా కానీ మనకు బాగానే వడ్డిస్తారు..." అన్నట్లు అధికార పార్టీ అండదండలు ఉంటే మనం ఏం చేసినా చెల్లుతుందని పలువురు భావిస్తున్నారు... కాదు... కాదు... అలానే జరుగుతోంది.. ఎందుకంటే అన్ని విషయాల్లోనే... ప్రభుత్వ పథకాల లబ్దిదారుల ఎంపికలో కూడా అధికార పార్టీ వారికి ముందుగా అందిస్తున్నారనేది అందరికీ తెలిసిన విషయమే... అధికారులు ఎవరైనా సరే తాము అధికార పార్టీకి చెందిన వారు అని చెప్తే చాలు సలాం కొట్టి మరి పంపిస్తున్నారు... ఇది నిజమే అనిచెప్పక తప్పదు... ఎందుకంటే పాల్వంచలో జరుగుతున్న

# పతనానికి పరాకాష్ట

(మొదటి పేజీ తరువాయి..)

పంద్రాగస్టు రోజున ఖమ్మంరూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామంలో చోటు చేసుకున్న టీఆర్ఎస్ నేత తమ్మినేని కృష్ణయ్య దారుణ హత్య అధికార టీఆర్ఎస్ పార్టీకి తీవ్ర అపవాదుగా మారింది. కృష్ణయ్యకు ప్రాణహానీ ఉందని అధికార పార్టీ నేతలందరికీ తెలిసిన విషయమే అయినా అతనిని కాపాడుకోవటానికి కనీస ప్రయత్నాలు జరగకపోవడం ఆ పార్టీలో నెలకొన్న వర్గవిబేధాలకు నిదర్శనమవుతుంది. తెల్దారుపల్లి గ్రామం పాలేరు నియోజకవర్గంలో ఉండగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృష్ణయ్య ముఖ్య అనుచరుడుగా కొనసాగుతున్నారు. అయితే తుమ్మల మంత్రిగా కొనసాగినంతవరకూ గ్రామంలో పోలీసుల నిఘా ఉండగా ఆ తర్వాత క్రమంగా పోలీసులు మొహం చాటేశారు. కృష్ణయ్య హత్యకు గతంలో కూడా రెండుసార్లు రెక్కి జరిగినట్లు తెలుస్తుంది. విషయం కాస్తా బయటకు పొక్కడంతో కృష్ణయ్య వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవటం తప్ప పోలీసుల నుండి కానీ, పార్టీ నుండి కానీ ఆయన ప్రాణ రక్షణకు ఎటువంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదు.

అదలా ఉండగా అవకాశం ఎదురుచూస్తున్న ప్రత్యర్థులు పంద్రాగస్టు రోజున దారికాచి కృష్ణయ్యను అతికిరాతకంగా హతమార్చిన విషయం తెలిసిందే. అయితే కృష్ణయ్య దారుణ హత్య విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపినప్పటికీ జిల్లా అధికార పార్టీ నేతల్లో చీమకుట్టినట్లుగా కూడా స్పందన లేకపోవడం యావత్ పార్టీ కేడర్‌ను తీవ్రంగా కలచివేస్తోంది. జిల్లా మంత్రి నుండి ప్రజాప్రతినిధుల వరకు కనీసం ఈ ఘటనను ఖండించిన పాపాన పోలేదు. చివరకు పాలేరు శాసనసభ్యుడు కూడా పట్టీపట్టనట్లుగా మౌనం వహించటం మండల స్థాయి ప్రజాప్రతినిధులు కూడా తెల్దారుపల్లి రాకపోవడం పార్టీలో గిరిగీసుకొని కూర్చున్న నేతల పోకడలకు అద్దంపడుతోంది. మరోవైపు కృష్ణయ్య హత్యకు ప్రధాన కారకులుగా భావిస్తున్న ప్రత్యర్థి పార్టీ నేతలతో స్థానిక టీఆర్ఎస్ నేతల చీకటి స్నేహం బహిరంగ రహస్యమే అయినప్పటికీ ప్రాణాలు తీస్తున్నా పట్టించుకోకపోవడం ఆ పార్టీ నేతలకే చెల్లింది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఈ స్నేహం బయట పడినప్పటికీ తమ పార్టీ నేత ప్రాణాలు బలిగొనే వారితో ఇప్పటికీ స్నేహాన్ని కొనసాగిస్తుండటం ఆ పార్టీని పతనావస్థ దిశగా తీసుకుపోతున్న నేతల తీరుకు నిలువెత్తు సాక్ష్యం అవుతుంది.

తెల్దారుపల్లి గ్రామంలో ఇప్పటికీ నాలుగు హత్యలు జరగగా కృష్ణయ్య హత్యతో ఐదుకు చేరింది. ఐతే కృష్ణయ్యను మట్టుబెడతారని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నేతలందరికీ తెలిసిన అంశమే అయినప్పటికీ తమకు సంబంధం లేదన్నట్లుగా నేతలు వ్యవహరించిన తీరు నిండు ప్రాణాలను బలిగొన్నది. రాష్ట్ర స్థాయి రాజకీయాల మాట ఎలా ఉన్నా జిల్లా స్థాయిలో టీఆర్ఎస్ పార్టీ నేతల జేబు పార్టీగా మారిపోయిందనటానికి ఈ ఘటన తార్కాణంగా నిలుస్తోంది. క్యాడరే పార్టీకి పునాదని, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని అధిష్టానం అనేకసార్లు పిలుపునిచ్చినా పార్టీ యూనిట్‌గా జిల్లాలో నేతలంతా ఏనాడూ అధిష్టానం ఆదేశాలను పాటించిన పాపాన పోలేదు. నేతలు ఎవరికి వారే పార్టీ తమదే అన్న రీతిలో ఒంటెద్దు పోకడలకు పోతుండటం ఆ పార్టీకి తీవ్ర శాపంగానే పరిణమించబోతుంది. గతంలో మాట ఎలా ఉన్నా క్రిష్ణయ్య హత్య వ్యవహారం పార్టీ అధిష్టానం వరకు వెళ్లడంతో ఖమ్మం జిల్లాలో నేతల వర్గపోరు సాక్షిగా పార్టీకి పతన గీతాన్ని లిఖిస్తున్న నేతలను కట్టడి చేయటంలో అధిష్టానం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాల్సి ఉంది.

అదలా ఉండగా సీనియర్ నేత, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కృష్ణయ్య హత్య ఘటన తీవ్రంగా కుంగదీసింది. జిల్లాలో పట్టుమని పది గ్రామపంచాయతీలు కూడా గెలవలేని టీఆర్ఎస్ పార్టీకి బలమైన పునాదులు వేసిన తుమ్మల ప్రస్తుతం మాత్రం కేడర్‌ను కూడా కాపాడుకోలేని స్థితిలో ఉన్నారు. తుమ్మల అనుచరులే టార్గెట్‌గా టీఆర్ఎస్ పార్టీలో కొందరు నేతలు పావులు కదుపుతుండగా ఇదే అదనుగా భావించటం వల్లే ప్రత్యర్థులు కృష్ణయ్యను మట్టుపెట్టారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. సహనానికి ఓ హద్దు ఉన్నప్పటికీ చావుల వరకు వెళుతున్న నేపథ్యంలో తనను నమ్ముకున్న క్యాడర్‌ను కాపాడుకోవటానికి తుమ్మల వేయబోయే అడుగులు ఆయన పరిణితికి పరీక్షగా మారాయి.

# అధికారికంగా నో..నో..

(మొదటి పేజీ తరువాయి..)

అక్రమ ఇసుక వ్యవహారం తెలిసిన వారు... ఈ వ్యవహారంలో పార్టీ నుంచి బహిష్కరణకు గురైన నాయకుడు హస్తం ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అతను చెప్పినట్లు అధికారులు తలాడిస్తున్నారని... అధికార పార్టీ వర్గీయులకు ఇసుక తోడే అవకాశం ఇస్తున్నారు కానీ.. ఇతరులు ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు వెళ్తే మాత్రం అధికారులు వెంటనే అక్కడకు వెళ్లి దాడులు నిర్వహించి వాహనాలను సీజ్ చేసేస్తున్నారు. దీన్ని బట్టే అర్థమవుతుంది.. అధికారులు ఎటు వైపు ఉన్నారో అని... తమ వద్ద ఉన్న కొంత డబ్బుతో ట్రాక్టర్ కొనుగోలు చేసుకొని... ప్రతీ ఆరు నెలలకు ఒకసారి ఈఎంఐలు చెల్లించుకుంటూ... రోజువారీ తోలకాలు వెళ్లి పెట్టిన పెట్టుబడిని రాబట్టుకునేందుకు నిరుద్యోగులు, గ్రామంలోని మధ్యతరగతి ప్రజలు ట్రాక్టర్లను కొనుగోలు చేసుకుంటారు. గ్రామాల్లో వ్యవసాయ సీజన్‌లో పొలాలకు దుక్కులు దున్నిన తరువాత మరలా ఏరువాక సాగితేనే కానీ మళ్లీ ట్రాక్టర్లకు గిరాకీలు ఉండవు... ఇలా ట్రాక్టర్లకు వ్యవసాయ పనులు అయిన తరువాత ఇసుక తోలకాలు, మట్టి తోలకాలు వెళ్తే రోజుకు ఎంతో కొంత డబ్బులు వస్తుంటాయి. ఆ డబ్బులను జమ చేసుకొని కుటుంబ అవసరాలకు, బండి కిస్తీకి కొంత దాచుకొని ఆ డబ్బులను పొదుపుగా వాడుతుంటారు. ఇలా ట్రాక్టర్లను ఈఎంఐలపై కొనుగోలు చేసిన వారు చేస్తుంటారు... కానీ గత ఏడాది కాలంగా ఇసుక ర్యాంపులను అధికారికంగా నిర్వహించకపోవడంతో వారి పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. అధికారులను అడిగితే నోనో... అంటున్నారు... కానీ కొంత మంది మాత్రం అక్రమంగా ఇసుక రవాణా చేసుకుంటున్నారు. ఇలా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే మాత్రం అధికారులే అడ్డుపడి వారు ఎంతోకొంత లంచం తీసుకొని ట్రాక్టర్లను వదులుతున్నారు.

**– అక్రమ ఇసుక రవాణాకు సై అంటున్న అధికారులు**

పాల్వంచ పట్టణ, మండల పరిధిలో ప్రభుత్వ ఇసుక ర్యాంపులు బంద్ అయి రెండు సంవత్సరాలు దాటింది. కానీ పాల్వంచ కుంటి నాగులగూడెం, గుడిపాడు, పాత పాల్వంచ, నగరం స్టేజి సూరారం నుంచి ప్రతీ రోజు అక్రమంగా పాల్వంచ టౌన్‌లోకి వందల ట్రాక్టర్ల ఇసుక వస్తుంది. అక్రమంగా ఇసుక తోలాలన్న వారు అధికార పార్టీకి ఆప్తులై ఉండాలి. లేకపోతే వారి ట్రాక్టర్లు తిరగవు. పైగా కేసులు కూడా నమోదు చేస్తారు. ఆఖరికి ప్రభుత్వ అభివృద్ధిలో భాగమైన సీసీ రోడ్లకు బిల్డింగ్‌లకు ఏ పనికైనా అక్రమ ఇసుకే మార్గం... పాల్వంచలో ఇసుక ర్యాంపులు లేకపోవడంతో బంజారా నుంచి లారీలలో పెద్ద ఎత్తున అక్రమంగా ఇసుక రవాణా గత రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వ ఇసుక ర్యాంపులు లేకపోవడంతో ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు ముఠా వాళ్లు తిండికి లేక అల్లాడిపోతున్నారు. ప్రభుత్వ అధికారులకు అన్ని తెలిసిన నియోజకవర్గ షాడో ఎమ్మెల్యే కోసం ఏమీ తెలియదన్నట్లు ఉంటున్నారు. ప్రభుత్వ ఇసుక ర్యాంపులు తెరిస్తే డబ్బులు నేరుగా ప్రభుత్వ ఖజానాకు వెళ్తాయి. కానీ చిన్నదొర దగ్గరకు ఎవరూ పోరు. ముడుపులు ముట్టచెప్పారని ఇసుక ర్యాంపులు తెరవనివ్వడం లేదు. గత ఎమ్మెల్యే జలగం వెంకటరావు ఉన్నప్పుడు పాల్వంచ పట్టణ, మండల పరిధిలో ఆరు ఇసుక ర్యాంపులు ప్రభుత్వం నిర్వహించేది. అప్పుడు ట్రాక్టర్ యజమానులు దానిమీద ఆధారపడ్డ డ్రైవర్లు, ముఠా వాళ్లు ప్రశాంతంగా జీవనం కొనసాగించేవారు. ప్రజలకు కూడా తక్కువ ధరలో ఇసుక దొరికేది. కానీ ఇప్పుడు కేవలం అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న ట్రాక్టర్లు, లారీలు మాత్రమే అక్రమంగా ఇసుక తోలుకుంటున్నారు. మిగిలిన వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ పాల్వంచపై దృష్టి సారించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టి ప్రభుత్వ ఇసుక ర్యాంపులు తెరవాలని ప్రజలు కోరుతున్నారు.

**– అధికారికంగా నో...నో...నో...**

గతంలో ప్రభుత్వం తరపున ఆరు వరకు ఇసుక ర్యాంపులు నడిచేవి. దీంతో ట్రాక్టర్ల యజమానులకు రోజు తోలకాలు ఉండటంతోచేతినిండా ఆదాయం వచ్చేది. అలా తమ అవసరాలు తీర్చుకుంటూ ఉండేవారు. కానీ ఇప్పుడు అధికారికంగా ర్యాంపులను నిర్వహించకపోవడంతో వారి పరిస్థితి మరింత కష్టతరంగా మారింది. అధికారులు ఇసుక ర్యాంపులను ఏర్పాటు చేయమని అడిగితే నోనో... అంటున్నారు. కానీ అక్రమ ఇసుక రవాణా మాత్రం వారి కనుసన్నల్లోనే జరుగుతోందని, ప్రజా ప్రతినిధుల ఎవరికి చెప్తే వారికి మాత్రం అనుమతులు ఇస్తూ... మిగతా వారు ఎవరైనా ఇసుక తోలకాలకు వెళ్తే వారిపై దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అయినా ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేస్తే ప్రభుత్వ ఖజానాకు ఆదాయం చేకూరుతుంది కదా... కానీ అధికారులు ఇలా ఎందుకు చేస్తున్నారంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**ఇబ్బందులు పడుతున్న ట్రాక్టర్ యజమానులు**

లక్షలు ఖర్చు చేసి కొనుగోలు చేసిన తమ ట్రాక్టర్ల ద్వారా ఎంతో కొంత ఉపాధి పొందుతామని అనుకొని కొనుగోలు చేసిన వారికి ఇప్పుడు చుక్కలెదురవుతున్నాయనేది వాస్తవం... ఎందుకంటే ఇసుక ర్యాంపులు నడిచిన సమయంలో రోజుకు సుమారు రూ.2 వేల వరకు వచ్చేదని, ఇప్పుడు ఆ ఆదాయం కూడా లేదని, నెలల తరబడి ట్రాక్టర్లనే ఇంట్లోనే ఉంచే పరిస్థితులు దాపురించాయని ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు ఆవేదన చెందుతున్నారు. ఇసుక ర్యాంపులు నడిస్తే అందరికీ ఇసుక తోలకాలు ఉండేవని, ఆ సమయంలో బండి కిస్తీలు కూడా నెలనెలా కట్టే వారమని, ఇప్పుడు కిస్తీలకు కూడా డబ్బులు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని వారు ఆవేదన చెందుతున్నారు. అధికారికంగా ఇసుక ర్యాంపులు నిర్వహించకపోయినా భవన నిర్మాణాలకు ఇసుక ఎక్కడి నుంచి వస్తుందో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా సుమారు 60 ట్రాక్టర్లు ర్యాంపులు లేక ఇంట్లోనే ఉంటున్నాయి. దీంతో వారు తినడానికి, పిల్లలను చదివించడానికి కూడా నానా ఇబ్బందులు పడుతున్నారు. నాలుగు రోజుల క్రితం ఒక ట్రాక్టర్ ఓనర్‌కి గుండెపోటు వచ్చి ఖమ్మం మమత ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడని, ఇలాంటి దుర్భర జీవితాన్ని తాము గడుపుతున్నామని ట్రాక్టర్ల యజమానులు ఆవేదన చెందుతున్నారు...

**– 'జలగం' హయాంలో పార్టీలకు అతీతంగా ర్యాంపుల నిర్వహణ**

గతంలో నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన జలగం వెంకటరావు హయాంలో పాల్వంచలో ఆరు ఇసుక ర్యాంపులు నిర్వహించేవారు. అయితే ఇక్కడ పార్టీలకు సంబంధం లేకుండా అందరికీ ఇసుక సమానంగా అందేది. అధికారులు కూడా సక్రమంగా తమ విధులు నిర్వహించారు. ట్రాక్టర్ల యజమానులు కూడా జలగం హయాంలోనే తమకు మంచి జరిగిందని చెప్పుకుంటున్నారు. కానీ ఇప్పుడు మాత్రం అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. చిన్నదొర చెప్పినట్లే నడుస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు కూడా లంచం తీసుకునే వారు కాదు... పార్టీలతో సం బంధం ఉండేది కాదు... పార్టీ నాయకులు కూడా అక్క డ ఎవరూ కనిపించే వారు కాదు... కానీ ప్రస్తుతం తా ము అధికార పార్టీ అని వైట్‌కాలర్ నాయకులంతా బయ ల్దేరారు. దీంతో ఇతరులకు అవకాశం లేకుండా పోయిం ది. దీనివల్ల ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లు, ముఠా కార్మికులంతా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.

**– ఎలాంటి జీవనోపాధి లేదు : బత్తుల వెంకటేశ్వర్లు, ట్రాక్టర్ యజమాని**

ఇసుక ర్యాంపులు తెరవకపోవడంతో మాకు జీవనోపాధి లేదు. గత ఐదారేళ్ల నుంచి ర్యాంపులు నడుస్తలేవు. ట్రాక్టర్ కిస్తీలు కూడా కట్టేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మాది పాల్వంచలోని జయమ్మ కాలనీ. కొంత మంది అధికార పార్టీ వర్గం ఉండటంతో వారికి ఇసుక అమ్ముకునేందుకు అనుమతులు ఇస్తున్నారు. మా బండ్లు తీసుకెళ్తే మాత్రం అధికారులు వచ్చి పట్టుకుంటున్నారు. మేం ఏం చేయాలి. ఎలా బ్రతకాలి. వెంటనే ర్యాంపులు ప్రారంభించి జీవనోపాధి కల్పించాలి.

# ప్రజాప్రతినిధులమా.. లేక నక్సల్సమా, టెర్రరిస్టులమా

**ఇల్లందురూరల్, ప్రభాతవార్త:**

గోదారి వరద ముంపు ప్రాంత బాధితులను పరామార్శించి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకోని వెళ్ళాలనే ఉద్ధేశ్యంతో తాము ముంపు ప్రాంతాలను సందర్శించేందుకు వెళ్ళగా ప్రభుత్వం నిరంకుశంగ, అప్రజాస్వామికంగ మా సీఎల్పీ బృందాన్ని అడ్డుకుందని శానసభ పక్షనేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు సీతక్క, శ్రీధర్‌బాబు, ఎంఎల్‌సీ జీవన్‌రెడ్డి అన్నారు. దీన్ని తాము తీవ్రంగ ఖండిసు _న్నట్లు తెలిపారు. ఈ మేరకు సింగరేణి గెస్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిపక్షాల ప్రజా ప్రతినిధులకు అసలు విలువ ఇవ్వటం లేదన్నారు. భద్రాచలంలో రెండు రోజుల క్రితం అదుపులోకి తీసుకున్న పోలీసులు తమను తొలుత పాల్వంచ, తరువాత కొత్తగూడెం అని చెప్పి నేరుగా ఇల్లందుకు తీసుకోని వచ్చి నడిరోడ్డు పై వదిలేసారన్నారు. అసలు తాము ప్రజాప్రతినిధులమా నక్సల్‌సమా లేక టెర్రరిస్టులమా అంటు అగ్రహం వ్యక్వం చేశారు. అసలు వరద ముంపు ప్రాంతాల బాధిత ప్రజలను ప్రభువ్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని, ఇక్కడి భాదిత ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీస్తారనే భయంతో మా బృందాన్ని అడ్డుకటుంన్నారన్నారు. ఇక ప్రాజెక్టుల్లో భారీ అవనితీ అక్రమాలు చోటు చేసుకున్నాయని ఈ విషయం బహిర్గంత చేస్తామని ప్రజలు దీన్ని నిలదీస్తారనే భయంతో ప్రాజెక్డుల సందర్శనను అడ్డుకుంటున్నారన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన మా పర్యటన అగదన్నారు. ప్రభుత్వం తీరును, ఆరాచాకాలను ప్రజాక్షేత్రంలో తెల్చుకుంటామన్నారు. ఇదిఇలా ఉండగ అక్రమంగ ఇతర ప్రాంతాలకు తమను తరలిస్తుండగ ఇల్లంఉ స్థానిక నాయకత్వం అడ్డుకోని తమను సింగరేణి గెస్టు హౌజ్‌కు తీసుకోని వెళ్ళారన్నారు. వారికి ప్రత్యే ధన్యవాదాలు తెలిపారు.

ఇదిఇలా ఉండగ అక్రమ అరెస్టులను ఖండిస్తు సీఎల్పీ బృంధానికి స్ణానిక సీపీఐ నాయకులు బ్రహ్మం, సారయ్య, శంశుద్ధిన్, శంకర్, ఐలయ్య, నాగయ్య, వార్డు కౌన్సిలర్ రవీందర్లు కలిసి సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ అగ్రనాయకత్వాన్ని కలిసిని వారిలో జానీ, డానియల్, చీమల వెంకటేశ్వర్లు, థల్‌సింగ్, డాక్డర్ రామచంద్రనాయక్, పోషం వెంకటేశ్వర్లు, మహబూబ్ ఉన్నారు.

# పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి

**కొత్తగూడెం, ఆగస్టు 17 – ప్రభాతవార్త:**

స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఈ నెల 21వ తేదీ నుంచి హరితహారం కార్యక్రమం చేపట్టి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి అటవీశాఖ ప్రత్యేక సీఎస్ శాంతికుమారి, పీసీసీఎఫ్ డోబ్రియల్‌తో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ... వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా 21న ప్రత్యేక సమావేశాలకు బదులు రాష్ట్ర వ్యాప్తంగా హరితహారం కార్యక్రమం చేపట్టి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. 8వ విడత హరితహారం కార్యక్రమం కింద జిల్లాలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పండుగ వాతావరణంలో 21వ తేదీన అధిక సంఖ్యలో మొక్కలు నాటాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ... జిల్లాలో 95.62 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 93 లక్షల మొక్కలు నాటామని అన్నారు. నాటిన మొక్కల లెక్కలు పక్కాగా ఉండేందుకు 60 లక్షల మొక్కలు జియోట్యాగింగ్ చేశామని చెప్పారు. ఈ నెలాఖరు వరకు లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. జిల్లా అటవీ అధికారి రంజిత్, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, డీడబ్ల్యూవో వరలక్ష్మి, సహకార అధికారి వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ ఈఎస్ జానయ్యలు పాల్గొన్నారు.

# పోటెత్తిన జనం

(మొదటి పేజీ తరువాయి..)

శ్రేయోభిలాషులు తరలి రావటంతో విందుకు ఏర్పాటు చేసిన ప్రాంగణం కిక్కిరిసిపోయింది. సుమారు 90 ఎకరాల్లో జరిగిన వేడుక వీక్షకులను కనువిందు చేసింది. రాజస్థాన్ ప్యాలెస్ సెట్టింగ్‌తో తీర్చిదిద్దిన రిసెప్షన్ అందరినీ ఆకట్టుకుంది. కరీంనగర్ జిల్లా యాదమ్మ వంటకాలు నోరూరించాయి. అతిథులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భారీ ఏర్పాట్లు చేశారు. ఉదయం 10 గంటలకు వేడుక ప్రారంభం కాగానే అప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి తరలివచ్చిన వివిధ వాహనాల్లో జనసందోహంతో కోలాహలంగా మారింది. అంచనాకు మించి మూడున్నరలక్షల మంది హాజరై ఉంటారని భావిస్తున్న ఈ వేడుక కనులపండువగా జరిగింది. శ్రీనివాసరెడ్డి కుమార్తె సప్నిరెడ్డి, అల్లుడు అర్జున్‌రెడ్డిలను దీవించటానికి వై.ఎస్.ఆర్.సి.పి. అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిళ, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌తో సహా పలువురు ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పొంగులేటి కుమార్తె విందు వేడుకలో ఏర్పాటు చేసిన సినీ, టీవీ ఫేమ్ మిమిక్రి శివారెడ్డి, యాంకర్ శ్యామల, సింగర్ లిప్సికల సంగీత విభావరి వీక్షకులను ఆకట్టుకుంది. అదలా ఉండగా విందు వేడుకల్లో పాల్గొన్న గర్భిణీ పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. వైరా నియోజకవర్గం నుంచి వచ్చిన గర్భిణీ ఏసుమణి అనే గర్భిణీకి నొప్పులు రావటంతో గమనించిన సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన టీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అక్కడికక్కడే ఆ గర్భిణీకి పురుడు పోశారు. అక్కడి నుండి నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

# చేపల వేటకు వెళ్లిన యువకుడు విద్యుత్ షాక్‌తో మృతి



తిరుమలాయపాలెం, ప్రభాతవార్త

చేపల వేటకు వెళ్ళి ఓ యువకుడు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పిండిప్రోలు గ్రామానికి చెందిన మల్లపల్లి నగేష్ (28) మేకల శ్రీకాంత్ పిండిప్రోలు గ్రామంలోని ఊరి చెరువు అలుగు వద్ద విద్యుత్ సహాయంతో చేపలు పట్టేందుకు ప్రయత్నించగా దగ్గర్లో ఉనన్న 11కేవీ లైన్‌కు విద్యుత్ వైర్‌ను తగిలించే క్రమంలో ఒక్కసారిగా విద్యుత్ షాక్ గురై మల్లెపల్ల నగేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మేకల శ్రీకాంత్ కొద్దిగా గాయాలు కాగా ఖమ్మంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. మల్లెపల్లి సత్యనారాయణ, లక్ష్మీల దంపతులకు కుమారుడు నగేష్ కూతురు సృజన ఉండగా మల్లెపల్లి సత్యనారాయణ ఇద్దరు పిల్లలు చిన్న వయస్సులోనే ఆయన మృతి చెందగా అప్పటినుండి భార్య లక్ష్మీ ఇద్దరు పిల్లలను సాకుతూ పెంచి ఇద్దరికీ పెళ్ళి చేసింది. నగేష్‌కి 4సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. భార్య సరిత ఈ మధ్యనే రాఖీ పండుగకు పుట్టింటికి వెళ్ళి ఇంకా రాలేదు. ఈ క్రమంలోనే విద్యుత్ షాక్‌తో నగేష్ మృతి చెందడం గ్రామాల్లో విషాదఛాయాలు అలుముకున్నాయి. నగేష్ తోటి స్నేహితులతో ఎంతో స్నేహంగా ఉండే వాడని స్నేహితులు కుటుంబ సభ్యులు విలపిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. నగేష్ తల్లి లక్ష్మీ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ రాఘవయ్య, సిబ్బంది సంఘటన స్థలం చేరుకొని జరిగిన సంఘటన పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు





కామేపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:

కామేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో సర్పంచ్ అజ్మీరా రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా ముమ్మరంగా బుధవారంపారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. ఏపీజీవీబీ బ్యాంక్, ఎంపీడీవో, ఎమ్మార్వో, ఈజీఎస్, ఐకెపి మండల కార్యాలయాలలో హైపో క్లోరైడ్‌ను పిచికారి చేశారు. అనంతరం పీహెచ్‌సీ, అదనపు ఆరోగ్య ఉపకేంద్రంలో పంచాయితీ ట్రాక్టర్ డోజార్‌తో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. హెల్త్ సబ్ సెంటర్‌కు నీటి సదుపాయం నిమిత్తం ఏర్పాటు చేసిన పైప్ పగలడంతో దానికి మరమ్మత్తులు పూర్తి చేశారు. అదే విధంగా మన ఊరు -మన బడి కార్యక్రమంలో భాగంగా కామేపల్లి స్కూల్ లో అభివృద్ధి పనులను సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఆయా కార్యక్రమాలను పంచాయితీ సెక్రటరీ పెంద్ర అనిల్ కుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ,స్కూల్ చైర్మన్, ఉపాధ్యాయులు, పంచాయితీ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# లంచం కేసులో అప్పటి సర్వే ఇన్‌స్పెక్టర్‌కు నాలుగేళ్ల కఠిన కారాగార శిక్ష

తల్లాడ, ఆగస్టు 17, ప్రభాతవార్త

తన భూమి సర్వే చేసి పంచనామా, సర్వేమ్యాప్ ఇవ్వడానికి రూ. 30వేల లంచం డిమాండ్ చేసిన కేసులో హైదరాబాద్‌లోని నాంపల్లి ఎసిబి కోర్టు అప్పటి సర్వే ఇన్సపెక్టర్‌కు నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష, పదివేలు జరిమానా విధించి తీర్పు ఇచ్చింది. తల్లాడలోని 92.93 సర్వే నంబర్‌కు సంబందించి మునుకూరి అప్పిరెడ్డి అత్తకి సంబందించిన భూమి సర్వే చేసి సర్వే రిపోర్టు పంచనామాకు దరఖాసు_ చేయగా నివేదిక ఇచ్చేందుకు ఖమ్మం అప్పటి ఎడి సర్వే అండ్ లాండ్ కార్యాలయంలో సర్వే ఇన్సపెక్టర్‌గా పనిచేసిన బొల్లు శ్రీనివాసరావు రూ. 30వేలు డిమాండ్ చేయగా అత్తవైపు నుండి అల్లుడు మునుకూరు అప్పిరెడ్డి ఎసిబి అధికారులను ఆశ్రయించగా పథకం ప్రకారం ఖమ్మం కలెక్టరేట్ ఆవరణలో అప్పిరెడ్డి నుండి సర్వే ఇన్సఫెక్టర్ డబ్బులు తీసుకుంటుండగా అప్పటి ఎసిబి డిఎస్‌పి టిపి విఠలేశ ్వర్, సిఐ జనార్దన్‌లు సిబ్బందితో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని నిందితుడ్ని హైదరాబాద్ రిమాండ్‌కు తరలించారు. 2015లో జరిగిన ఈ సంఘటనతో ఎసిబి కోర్టులో సాక్షుల విచారించిన కోర్టు నిందితుడికి నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, పదివేల రూపాయలు జరిమానా విదిస్తూ తీర్పుచెప్పారు. ఈ సందర్బంగా కేసు ట్రైయిల్‌ను పరిక్షించిన ఎం శ్రీనివాస్‌ను, కోర్టు కానిస్టేబుల్ ఎం శ్రీనివాసాచారిని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కవితను ఖమ్మం ఎసిబి డిఎస్పీ ఎస్ సూర్యనారాయణ

## డబల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు

### బిఎస్పీ జిల్లా అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వర్లు



ఖమ్మంరూరల్ ఆగస్ట్ 17 ప్రభాతవార్త

ఖమ్మంరూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో ఇటీవల నిర్వహించిన డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని బిఎస్పీ జిల్లా అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వర్లు ఆరోపించారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన వారిని కాకుండా అనర్హులకు ఇళ్లు కేటాయించారని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లాటరీ పద్ధతిలో ఎంపిక చేయకుండా గ్రామసభలో ముందుగా తయారు చేసిన జాబితాను ప్రజల సమక్షంలో చదివి వినిపించి ఎంపిక చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాస్తవాన్ని పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని, అనర్హులను అట్టి జాబితా నుండి తిరిగి గ్రామంలో గ్రామస్థుల సమక్షంలో గ్రామ సభ నిర్వహించి లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు.

## పగలు దొంగతనం చేస్తూ దిరికిన దొంగలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::

పట్టపగలు ఒక ఇంట్లో దొంగతనం చేస్తూ దొంగలు పట్టుబడిన సంఘటన లక్ష్మీపురం గ్రామంలో చోటు చేసుకుంది. లక్ష్మీపురం గ్రామంలో నాగిరెడ్డి ఇంట్లో వారి కుటుంబసభ్యులు పని మీద పొలానికి వెళ్ళిన సమయంలో వారింటి తాళాలు పొలగొడుతున్న ముగ్గురును పట్టుకుని దేహశుద్ధి చేయగా తాము దొంగతనానికే వచ్చినట్లు తెలిపారని స్థానికులు తెలియజేశ్మారు. వీరు గ్యాస్‌పోయిలు రిపేర్ చేస్తామని వంకతో గ్రామాల్లో సంచరిస్తూ ఎవరూలేని ఇళ్ళను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలియజేశారు. దొంగతనానికి వచ్చిన దొంగలు తెలపిన వివరాల ప్రకారం ఒకరు గుంటూరు చెందిన వ్యక్తం, మరొకరు విజయ వాడకు చెందిన వ్యక్తి, మరొకరు భద్రాచలంకు చెందిన వ్యక్తిగా వీరు భద్రా చలంలో ఒక రూం తీసుకుని కిరాయికుంటూ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నట్లు స్థానికులు తెలిపారు.

## డిగ్రీ ఫస్ట్‌ఇయర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త ::

పట్టణంలోని సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాల మణుగూరులో డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దోస్త్ ద్వారా ధరఖాస్తు చేసుకోవడానికి అవగాహన సదస్సు ఈ నెల 18 నుండి 19వ తేదీలలో నిర్వహించబడునని పిఓ గౌతమ్ పోత్రు తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన గిరిజన బాలురు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గిరిజన విద్యార్థులకు ప్రత్యేకంగా దోస్త్ రెండవ దశలో ధరఖాస్తు చేయబడునని, ఈ కళాశాలలో ఉచిత విద్య వసతి ఇతర సదుపాయాలు ఉన్నాయన్నారు.




### గ్రామాలలో వరుస దొంగతనాలు... పట్టించుకోని పోలీసులు

## రాత్రి సమయాల్లో దేవాలయాలు టార్గెట్

తిరుమలాయపాలెం, ఆగస్టు 17, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పలు గ్రామాల్లో 10రోజుల వ్యవధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ... ఇండ్లతో పాటు దేవాలయాల్ని టార్గెట్ చేస్తున్నారు. ఇంత జరుగుతున్న పోలీసులు పట్టించుకోకపోవడం శోచనీయం. ఇటీవల తిరుమలయపాలెం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌కి అతికొద్ది దూరంలో దొంగలు ఇండ్లలోకి చొరబడి చోరీకి పాల్పడ్డారు. ఇదే క్రమంలో మంగళవారం రాత్రి పిండిప్రోలు శివాలయంలో తాళాలు పగలగొట్టి ఉండిలో ఉన్న సుమారు రూ. 15,000నగదు ఎత్తుకెళ్ళారని అర్చకులు మడికంటి వీరభద్రం తెలిపారు. అనంతరం ఏలువారిగూడెం రామాలయంలో బీరోలు శివాలయంలో ఇనపరాడ్లుతో తాళాలు పగలగొట్టేందుకు ప్రయత్నించారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఏఎస్ఐ రాఘువ ఇబ్బంది అక్కడికి వెళ్ళి పరిశీలించి క్లూస్ టీమ్‌కు సమాచారం అందించారు. క్లూస్ టీం అధికారులు వచ్చి కొన్ని ఆధారాలను సేకరించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు లేకపోవడం రాత్రి సమయంలో పోలీసులు పెట్రోలింగ్ చేయకపోవడం వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## గేదెల కోసం చెరువులో దిగి వ్యక్తి మృతి

టేకులపల్లి, ప్రభాతవార్త :

టేకులపల్లి మండలం బోడు కొత్తగూడెం గ్రామానికి చెందిన ఎట్టి లక్ష్మినర్సు (55) అనే వ్యక్తి గేదెల కోసం చెరువులో దిగి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం కోయగూడెం ఓసీ సమీపంలోని ఓ చెరువు సమీపంలో గేదెలను మేత కోసం తీసుకెళ్లారు. ఆ గేదెలు ఆ చెరువులో దిగాయి. వాటిని బయటకు తోలుకొచ్చేందుకు ప్రయత్నం చేయగా, రాక పోవడంతో ఆయనే స్వయంగా చెరువులో దిగి బయటకు తోలే ప్రయత్నం చేయగా, లోతుగా ఉన్న ప్రాంతానికి వెళ్లి ఈత కొడుతూ బయటకు వచ్చే ప్రయత్నం చేసినా చివరకు ఆ నీటిలో మునిగి మృతి చెందాడు. ఎట్టి లక్ష్మినర్సు రోజువారిగానే వ్యవసాయం చేసుకుంటూ గేదెలు తోలుకొని ఓసీ వైపు వెళ్లాడు. బోడు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. మృతుడు లక్ష్మినర్సుకు నలుగురు కూతుళ్లు, ఒక కొడుకు, భార్య ఉన్నారు.

## కామేపల్లి మండలానికి
## 1421 ఆసరా పించన్లు మంజూరు

కామేపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:

కామేపల్లి మండలానికి 1421 ఆసరా పెన్షన్‌లు నూతనంగా మంజూరైనట్లు ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ బుధవారం తెలిపారు. 57 నుంచి 64 ఏళ్లు పైబడిన వారు 797,65 ఏళ్లు పై బడిన వారు 143, వితంతువు పెన్షన్‌లు 314, ఒంటరి మహిళలు 5, దివ్యాంగులు 149, పైలేరియా బాధితులు 13 మంది ఉన్నట్లు తెలిపారు. గతంలో మండలంలో 4,500లు ఉండగా వాటికి అదనంగా 1421 పెన్షన్లు మంజూరు కావడం జరిగిందని వెల్లడించారు. వారందరికి ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లను అనతి కాలంలోనే అందించి ఆదుకోవడం జరుగుతుందన్నారు.

## చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీ పెరాయిగూడెం గ్రామానికి చెందిన బూటారి శ్రీను (29) అనే యువకుడు బుధవారం చేపల వేటకు వెళ్ళి వాగులో పడి మృతిచెందాడు. పర్ణశాల అడ్డరోడ్డు సమీపంలో సీతవాగు వద్ద ముగ్గురు వ్యక్తులు కలిసి చేపల వేటకు వెళ్ళారు. వాగులో చేపలను వేటాడుతుండగా గోదావరి వరద ప్రవాహం వాగులోకి ఎక్కువగా రావడంతో ప్రమాదవశాత్తు వాగులో పడిపోయాడు. ఎంత సేపటికి శ్రీను పైకి రాకపోవడంతో మిగతా ఇద్దరు వ్యక్తులు గ్రామస్తులకు సమాచారం అందించారు. వాగులో శ్రీను కోసం వెతకసాగి శ్రీను మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడు శ్రీనుకు భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మిని గురుకులంలో బోధనేతర సిబ్బంది నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత మినీ గురుకులం (బాలికలు) పినపాక పాఠశాల నందు పనిచేయుటకు భోధనేతర సిబ్బంది కొరకై స్థానిక గిరిజన మహిళల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. భోధనేతర సిబ్బందిని అవుట్‌సోర్సింగ్ పద్ధతిన నియామకం చేయడం జరుగుతుందని, భోధనేతర సిబ్బందిగా పనిచేయుటకు స్థానిక గిరిజన మహిళల అభ్యర్ధన యొక్క విద్యార్థులతో పొందిన మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడునని ఆయన అన్నారు. భోధనేతర సిబ్బంది ఖాళీలు అకౌంటెంట్ పోస్టుకు కావాల్సిన విద్యార్హతలు డిగ్రీ, ప్రిపేర్ లెబలి, విత్ కంప్యూటర్ నాలెడ్జ్, అకౌంటెంట్‌కు నెలకు రూ.10వేలు, ఏఎన్ఎంకు రూ.9వేలు, వేతనం ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. అభ్యర్థులు తమ ధరఖాస్తులకు ఈ నెల 18వ తేదీ నుండి 22వ తేదీలోగా మినీ గురుకులం పినపాక నందు స్వయంగా సమర్పించాల్సి ఉంటుందని, అభ్యర్థుల ధరఖాస్తులను పరిశీలించిన అనంతరం వారి యొక్క విద్యార్హతల ఆధారంగా, మెరిట్ ప్రాతిపదికన ద్వారా ఎంపిక చేయబడునని ఆయన అన్నారు. స్థానిక గిరిజన మహిళ అభ్యర్థులను మాత్రమే నింపబడునని మరియు స్థానిక గిరిజన మహిళలకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందని, అభ్యర్థులు నిర్ణీత ధరఖాస్తు నమూనా ద్వారా మాత్రమే ధరఖాస్తు చేయాలని, బయోడేటా ఫారం ద్వారా సమర్పించకూడదని, అలాగే అవసరమగు అర్హతలు గల స్థానిక గిరిజన మహిళా అభ్యర్థులు లభించినచో అర్హతలలో సడలింపు కూడా ఇవ్వబడునని, ఆయన తెలుపుతూ ఇంకా ఏమన్నా వివరాల కొరకు ప్రధానోపధ్యాయులు, మినీ గురుకులం, పినపాక సెల్ నెంబర్ 7702166281కు కాల్ చేసి తెలుసుకోవాలని ఆయన అన్నారు.

## కేసిఆర్ విఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :
విఆర్ఏలకు 2017లో మరియు 2020లో తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాక్షిగా ముఖ్యమంత్రి కేసిఆర్ పే స్కేల్ అమలు చేస్తామని ప్రకటించారు కానీ నేటి వరకు పే స్కేలు అమలుకు నోచుకోవడం లేదని విఆర్ఏల జేఏసీ జిల్లా సహాయ అధ్యక్షులు కొండయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.బ్రహ్మాచారి తెలిపారు. విఆర్ఏలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, జూలై 25వ తేదీ నుండి జరుగుతున్న రాష్ట్ర వ్యాప్తం నిరవధిక సమ్మెను ప్రభుత్వం పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ విఆర్ఏలు భద్రాచలం సబ్ కలెక్టర్



కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. అర్హులైన విఆర్ఏలకు ప్రమోషన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కారుణ్య నియామకాలు చేపట్టాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పనిభారం అధికంగా ఉందని, వేతనాలు మాత్రం చాలా తక్కువగా ఇస్తున్నారని వాపోయారు. సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకోవాలని, గత హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడం మంచిది కాదని వెంటనే చర్చలను ప్రారంభించి కార్మికుల డిమాండ్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు నకిరికంటి నాగరాజు, వీఆర్ఏల జేఏసీ నాయకులు నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, గణేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చర్ల, ప్రభాతవార్త :
చర్ల మండలంలో భవన కార్మికులు పనిచేస్తున్న పలు పని ప్రదేశాలను ఐఎఫ్‌టీయూ నాయకత్వం సందర్శించి కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ డివిజన్ నాయకులు లంకా వెంకట్ మాట్లాడుతూ .. ఇటీవల వచ్చిన భారీ వర్షాలు వరద కారణంగా భవన నిర్మాణ కార్మికుల పనులను లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్మికులు పడుతున్న బాధలను దృష్టిలో ఉంచుకుని ఆర్థిక సహాకారం అందించాలని అన్నారు. కార్మికులకు హెల్త్‌కార్డు సౌకర్యం కల్పించాలని, 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు రూ.6వేలు పెన్షన్ ఇవ్వాలని, కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారం నిధిని మంజూరు చేయాలని అన్నారు. పని భద్రత, తగిన ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, రేషన్ కార్డులతో




సంబంధం లేకుండా భవన నిర్మాణ కార్మికులను గుర్తించాలని అన్నారు. ఇస్త్రం కార్డులు ప్రభుత్వమే అందించాలని లేని యెడల సంఘం ఆధ్వర్యంలో కార్మికులను ఐక్యం చేసి పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొండా చరణ్, ముసలి సతీష్, నాని, రాజు, వేణు, మంగమ్మ, వెని తదితరులు పాల్గొన్నారు.

### నిత్యాన్నదానానికి విరాళాలు



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రూ.1,29,000లను విరాళంగా విజయవాడకు చెందిన తుమ్మల విజయభాను, దివ్య దంపతులు బుధవారం ఆలయ అధికారులకు అందజేశారు. శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు ముందుగా దర్శనం అనంతరం ఆలయ అధికారులకు ఈ విరాళాన్ని అందజేశారు. అనంతరం వేద పండితులు దేవస్థానంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసీ తీర్థప్రసాద వితరణ గావించారు.

### పశుగ్రాసం అందజేత

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :



ఇటీవల వరదల వల్ల రైతులు నిల్వ చేసుకున్న పశుగ్రాసం గోదావరి వరదల్లో కొట్టుకుపోవడంతో వరద ముంపు గ్రామాలలో ఉన్న పశువులకు పశుగ్రాసం కొరత ఏర్పడింది. దీంతో పశుసంవర్ధక శాఖ అధికారులు పర్ణశాల గ్రామపంచాయతీలోని రైతులకు పశుగ్రాసాన్ని సర్పంచ్ తెల్లం వరలక్ష్మి సమక్షంలో అందించారు. సర్పంచ్ వరలక్ష్మి మాట్లాడుతూ .. వరదల వల్ల పశుదాన కొరత ఏర్పడిందని ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకుని రైతులకు ఈ పశువుల దానను పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని, వరద ముంపు ప్రాంతాలలో అనేక పశువులు ఉన్నాయని, వాటిని పశుదానను పూర్తిస్థాయిలో అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.






### ఉచిత పశువుదాన పంపిణీ



బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లోని ప్రాంతీయ పశువైద్యశాల ప్రాంగణంలో మండల పశువైద్యాధికారి డా.రవీందర్, డా.ఠాగూర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నిధుల నుండి గోదావరి పవిత్ర ప్రాంతంలో గల పశుపోషణలకు ఉచిత పశువుదానను జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత పంపిణీ చేశారు. 18న సారపాక గ్రామపంచాయతీ వారికి, 22న నాగినేనిప్రోలు రెడ్డిపాలెం రైతులకు పశువు దాన పంపిణీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు వారికి సంబంధించిన పశువుల సంఖ్య ఆధారంగా దాన పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులందరూ తప్పనిసరిగా ఆధార్‌కార్డ్ తీసుకురావాలని తెలిపారు. గోదావరి ప్రభావిత ప్రాంతాలలో గల రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### దుర్గావాహిని శక్తిసాధన కేంద్రం ప్రారంభం



బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::
బూర్గంపహాడ్ మండలం రెడ్డిపాలెం గ్రామంలో బుధవారం విశ్వహిందూ పరిషత్‌లో యువతులు (అమ్మాయిలు) విభాగం అయిన దుర్గావాహిని శక్తి సాధన కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అర్చక పురోహత్ సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ .. నేటి సమాజంలో ఆడపిల్లలు ఎలాంటి విపత్కర పరిస్థితులను అయినా ఎదుర్కొనే విధంగా ఉండాలని, లవ్‌జీహాద్‌లను అడ్డుకునే విధంగా ఉండాలని, దానిలో భాగంగానే రెడ్డిపాలెం గ్రామంలో విశ్వహిందూ పరిషత్ యువతుల విభాగం అయిన దుర్గావాహిని శక్తిసాధన కేంద్రం ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా కార్యకర్తలకు కరాటే, కర్ర సాము, సూర్యనమస్కారాలు, వ్యాయామాలు, యోగాసనాలు నేర్పించబడతాయని ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న దుర్గావాహిని కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, భాగ్యలక్ష్మి విభాగ్ దుర్గావాహిని సంయోజిక రేగడి స్వరశ్రీ, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యధ్యక్షులు అవులూరి శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, జిల్లా సహకార్యదర్శి గంగాధరి, సీత, తదితరులు పాల్గొన్నారు.

### రక్తదాన శిబిరం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



75 స్వాతంత్ర్య దినోత్సవాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా సీఆర్‌పీఎఫ్, రోటరీ క్లబ్ ఆఫ్ రివెర్ సైడ్ భద్రాచలం ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిభిరాన్ని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ప్రారంభించగా పట్టణ సీ.ఐ పి.నీగరాజురెడ్డి, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ కమాండెంట్ కమల్, సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు.

# అట్టహాసంగా మధిర జోనల్ క్రీడలు





*మధిర,ఆగస్టు 17, ప్రభాతవార్త :*

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా మధిర పట్టణంలోని టీవీఎం ఉన్నత పాఠశాలలో మధిర, ఎర్రుపాలెం, బోనకల్, వైరా మండలాలకు చెందిన విద్యార్థులకు జోనల్ క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా మధిర మున్సిపాలిటీ చైర్మన్ మొండితోక లత, మధిర తహాశీల్దార్ రాళ్ళబండి రాంబాబు, ఎంపీడీవో కుడుముల వియభాస్కర్‌రెడ్డి, కమిషనర్ అంబటి రమాదేవిల ఆద్వర్యంలో జోనల్ క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ జోనల్ క్రీడలకు కన్వీనర్‌గా ఎండీవో వై ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె ఎల్లారెడ్డి వ్యవహరించారు. అనంతరం కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్దులను జిల్లా పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. జిల్లాకు ఎంపికైనా విద్యార్దులకు ఈ నెల 19వ తేదీన ఖమ్మంలో జిల్లా స్దాయి పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. జోనల్ క్రీడల విజయవంతానికి కృషి చేసిన 4మండలాల వ్యాయామ ఉపాధ్యాయులకు ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులకు నిర్వాహకులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# తమ్మినేని ఇంటిపై దాడితో సంబంధం లేదు

### జానీమియాను కేసులో ఇరికించటం సబబుకాదు

### సిపిఐ మండల కార్యదర్శి కమలాకర్

*ఖమ్మంరూరల్ ఆగస్ట్ 17 ప్రభాతవార్త*



ఖమ మ్మంరూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామంలో ఈనెల 15వ తేదీన దారుణ హత్యకు గురైన తమ్మినేని కృష్ణయ్య హత్య అనంతరం అదే గ్రామానికి చెందిన తమ్మినేని కోటేశ్వరరావు ఇంటిపై దాడి చేసిన కేసులో మద్దులపల్లికి చెందిన సిపిఐ సహాయ కార్యదర్శి జానిమియాను ఇరికించటం సబబు కాదని మండల సిపిఐ కార్యదర్శి పుచ్చకాయల కమలాకర్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటన సారాంశ వివరాలు ఇలా ఉన్నాయి. కృష్ణయ్య హత్య జరిగిన రోజు పోలీసులకు తెల్దారుపల్లి బస్ స్టేజీ వద్ద టెంట్ ఏర్పాటు చేసి వారికి మంచినీరు సరఫరా చేయటం జరిగిందని వివరించారు. ఇలాంటి సందర్భంలో జానిమియాపై కోటేశ్వరరావు కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయటాన్ని ఆయన ఖండించారు. తక్షణమే అట్టి ఫిర్యాదులోని జానిమియా పేరును తొలగించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు వెంపటి సురేందర్, రెంటాల శ్రీరాములు, చెరుకుపల్లి భాస్కర్, జానిమియా తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సత్యనారాయణకు ఆర్.జె.సి. చేయూత

*ఖమ్మం ప్రభాతవార్త ఆగస్ట్ 17*



ఇటీవల కారు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన సూర్య దినపత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో ఇంఛార్జి పసుపులేటి సత్యనారాయణకు ఆర్.జె.సి., ఎస్.బి.ఐ.టి విద్యాసంస్థల అధినేత ఆర్జేసీ కృష్ణ చేయూతను అందించారు. బుధవారం సత్యనారాయణ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరు, ఆసుపత్రిలో పొందిన వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. సత్యనారాయణ త్వరగా కోలుకోవాలని తన వంతు చేయూతగా రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని సత్యనారాయణకు ఆర్జీసీ కృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సత్యనారాయణను పరామర్శించిన వారిలో వార్త స్టాఫ్ రిపోర్టర్ గుద్దేటి రమేష్‌బాబు, వి5 రీజనల్ కోఆర్డినేటర్ కె.వి., సూర్య ఖమ్మం ఆర్.సి. మేడి రమేష్, మనం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రక్తదానం మహాదానం

*ఖమ్మంరూరల్ ఆగస్టు 17 ప్రభాతవార్త*





భారత స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా స్థానిక రామ్‌లీలా ఫంక్షన్ హాల్‌లో రక్తదానం ఏర్పాటు చేశారు. ఎంపిడివో అశోక్‌కుమార్ రక్తదానం చేసి ప్రారంభించారు. అన్ని దానాల్లో కన్నా రక్తదానం మిన్న అని, రక్తదానంతో ప్రాణదానం చేసినవారమవుతామన్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానంగా నిలవాల్సిన ఆవశ్యకతను ఎంపిడిఓ అశోక్ వివరించారు. ఉద్యోగులు, నాయకులు, పత్రికా విలేకరుల స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయటం శుభసూచకమన్నారు. ఈ శిబిరంలో 15 మంది వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు రక్తదానం చేసిన వారికి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సుమ, జెడ్పీటీటీ వరప్రసాద్, ఎం.వి.పాలెం డాక్టర్ శ్రీదేవి, సుడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి, ఎ.పి.ఒ. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే తలమానికం చేనేత వస్త్రాలు

*ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:*

చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని పబ్లిక్ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన చేనేత వస్త్రప్రదర్శన మరియు అమ్మకాల కార్యక్రమాన్ని బుధవారం రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నేసిన చేనేత వస్త్రాలకు రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే మంచి గుర్తింపు ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ చేనేత వస్త్ర పరిశ్రమకు ప్రాధాన్యతనిస్తూ చేయూతనిస్తున్నారన్నారు. వివిధ డిజైన్లలో నేసిన వస్త్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగరమేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# నీతి అయోగ్ బృందం పీహెచ్‌సీ సందర్శన



*బోనకల్, ఆగస్టు 17, ప్రభాతవార్త :*

పీఐపి ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ ప్లాన్స్ పరిశీలనకై నీతి అయోగ్ కేంద్ర పరిశీలఅక బృందం పీహెచ్‌సి బోనకల్, పల్లె దవఖాన బ్రాహ్మణపల్లిని బుధవారం సందర్శించారు. ఈ సంరద్భంగా కేంద్రం బృందం మధుబిద్రీ, డా॥ ప్రభుస్వామి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా॥ సైదులు, ఎన్‌హెచ్‌ఎం సమన్వయకర్త నీలోహనలు హజరైనారు. అనంతరం బోనకల్ పీహెచ్‌సీని సందర్శించి అన్ని జాతీయ కార్యక్రమాలు పరిశీలన చేశారు. వోపి సేవలు, ల్యాబ్, ఫ్మారసీ, డెలివరీలు, గర్బిణీ స్త్రీల నమోదు సేవలు, బాలింతల గృహ సందర్శన వారికి అందుతున్న సేవలు, టీబీ, లెప్రసీ, బీపీ, మధుమోహం వ్యాధిగ్రస్తులకు అందుతున్న సేవలు,ఆశాలు, ఎఎన్ఎంస్ ద్వారా అందుతున్న సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. పీహెచ్‌సీలో అందుతున్న సేవలను వైద్యాధికారి డా॥ బాలక్రిష్ణ ద్వారా వివరాలు తెలుసుకున్నారు. బ్రాహ్మణపల్లి దవాఖాన వైద్యాధికారి డా॥ గ్రీష్మ ద్వారా పల్లె దవాఖానాలో అందుతున్న సేవలు తెలుసుకొని వివరాలు స్వీకరించారు. బ్రాహ్మణపల్లి ఎఎన్ఎంస్ ఎం శ్రీలక్ష్మీ, వెంకటరమణ, ఆశాల ద్వారా వివరాలు స్వీకరించారు. రికార్డ్స్ పరిశీలనచేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌డి పి శ్రీనివాసరావు, స్టాప్‌నర్స్ భవాని, ఫార్మసిస్ట్ రాధాలత, ఎల్‌టీ యాకుబ్, నాగరాజు, సూపర్‌వైజర్స్ ఎం దానయ్య, టీ స్వర్ణమూర్తి, పి రాజ్యలక్ష్మీ, డీఈవో నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# ఆత్కూరులో కొత్త ఫించన్ల పంపిణీ



*మధిర, ఆగస్టు 17, ప్రభాతవార్త :*

75 సంవత్సరాల భారతదేశ స్వాతంత్ర్యాన్ని పురస్కరించుకొని వజ్రోత్సవాల్లో భాగంగారాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 15న ప్రకటించిన కొత్త పించన్లను బుధవారం మొట్టమొదటిగా ఆత్కూరు గ్రామంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ప్రారంబించారు. ఈ పించన్ల పంపిణీలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఆత్కూరు సర్పంచ్ అబ్బూరి సంధ్యారాణి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, ఎంపీపీ మొండెం లలిత, పంచాయితీ సెక్రటరీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన రక్తదాన శిబిరం

*మధిర, ఆగస్టు 17, ప్రభాతవార్త :*



మధిర సీవీల్ హాస్పిటల్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన బ్లడ్ డోనేషన్ క్యాంపు విజయవంతమైంది. ఈ శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదనపు వైద్యాధికారిణి డా॥ ప్రవీణ్ పర్యవేక్షించి రక్తదాతలకు అభినందనలు తెలిపారు. సివిల్ హస్పిటల్‌లో హెచ్‌ఐవి/ఎయిడ్స్ విభాగం ఐసీటీసీ ల్యాబ్ రికార్డ్సను తనిఖీ చేసి హెచ్‌ఐవి పరీక్షలు పేషెంట్‌కు ఇచ్చే మందులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు. పీహెచ్‌సిదెందుకూరు పీహెచ్‌సిమాటూరుపేట పరిధిలో ఉననన లెప్రసికేసులు వివరాలు నోడల్ పర్సన్‌లు వి భాస్కరరావు, లంకా కొండయ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ బ్లడ్ డొనేట్ క్యాంపులో వైద్యులు అనిల్‌కుమార్, వెంకటేష్, శశిధర్, ఆరోగ్య సిబ్బందిపాల్గొన్నారు.




## మాణికం ఠాకూర్‌ని కలిసిన టీపీసీసీ మెంబర్ ఎడవల్లి

*కొత్తగూడెం, ఆగస్టు 17 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం నియోజకవర్గ టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ బుధవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో తెలంగాణప్రదేశ్ కమిటీ ఇంచార్జి మాణికం ఠాకూర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం చర్లగూడ, మంజీర, ఇందుర్తి గ్రామాలకు ఇంచార్జిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఎడవల్లి మాట్లాడుతూ... మునుగోడు నియోజకవర్గంలో కొన్ని గ్రామాలకు తనను ఇంచార్జిగా వేయడం సంతోషంగా ఉందని, తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని అన్నారు. ఈ నెల 20వ తేదీన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ జన్మదినం సందర్భంగా 119 నియోజకవర్గంలో ఘనంగా నిర్వహిస్తారని, ఇందులో భాగంగా ఎడవల్లి మునుగోడు నియోజకవర్గంలో మర్రిగూడె మండలంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి రంగరంగ వైభవంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని చెప్పారు.

## ఉన్నత శిఖరాలను అదిరోహించాలి

*కొత్తగూడెం స్పోర్ట్స్, ఆగస్టు 17 - ప్రభాతవార్త:*



తన కుమారుడు పంజాబ్ రాష్ట్రంలోని హర్యానా జిల్లాలోని రోతక్‌లో జరిగిన మినీ నేషనల్ క్రికెట్ పోటీల్లో తన టీంను గెలిపించేందుకు ఎనలేని కృషి చేశాడని తన కుమారుడు విశ్వక్‌సేనుడు ఉన్నత శిఖరాలను అదిరోహించాలని తండ్రి మ ల్లేష్ ఆకాంక్షించారు. క్రికెట్‌లో బంగారు పతకం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని మల్లేష్ ప్రభాతవార్తతో మాట్లాడారు. తన సంతోషాన్ని పంచుకున్నాడు. తన కుమారుడు నవభారత్ స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్నాడని, తన కుమారుడికి క్రికెట్ పట్ల ఉన్న మక్కువతో తను మంచి ప్రోత్సాహం ఇస్తున్నాడని, రాష్ట్రస్థాయిలోనే కాకుండా అంతర్‌రాష్ట్ర పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ కనపర్చాలిన ఆశిస్తున్నాడు.

## దేశానికే తలమానికం చేనేత వస్త్రాలు

**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:**

చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని పబ్లిక్ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన చేనేత వస్త్రప్రదర్శన మరియు అమ్మకాల కార్యక్రమాన్ని బుధవారం రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నేసిన చేనేత వస్త్రాలకు రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే మంచి గుర్తింపు ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ చేనేత వస్త్ర పరిశ్రమకు ప్రాధాన్యతనిస్తూ చేయూతనిస్తున్నారన్నారు. వివిధ డిజైన్లలో నేసిన వస్త్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగరమేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి అదృశ్యంపై కేసు నమోదు

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 17 - ప్రభాతవార్త:*



కూలీలైన్ ఏరియాకు చెందిన యువకుడి అదృశ్యంపై బుధవారం త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... కూలీలైన్‌కు చెందిన చౌరస్యా రాజ్‌కుమార్ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి ఒక్కగానొక్క కుమారుడు పవన్ (21) కుటుంబానికి తోడుగా ఉంటూ కొత్తగూడెం చిన్నబజార్‌లో ఒక పూల దుకాణంలో పనిచేస్తున్నాడు. ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం పూల దుకాణానికి వెళ్తున్నానని చెప్పిన పవన్ రాత్రి సమయానికి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబం సభ్యులు పవన్ పనిచేసే పూల దుకాణంలో యజమానులను విచారించగా అతను నేను ఈ రోజు పనికి రావడం లేదని చెప్పి వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. కంగారు పడిన కుటుంబ సభ్యులు బందువులు, తెలిసిన వారు, స్నేహితుల ఇళ్లలో అప్పటి నుంచి విచారించారు. ఎక్కడా అతని ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు

## సర్వసభ్యసమావేశానికి అధికారుల గైర్హాజరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

**బచ్చన్నపేట, ఆగస్టు17, ప్రభాతవార్త:**




మండలంలోని ప్రజల సమస్యలు తీర్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారుకానీ మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడంతోపాటు కొందరు అధికారులు సమయపాలన లేకుండా రావడంపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని శాఖలలో అధికారులకు మండల సభకు హాజరు కావడం లేదని, సరైన సంజాయిషీ ఇవ్వకపోవడం సరైన పద్ధతి కాదని మార్చుకోవాలని జడ్పీవైస్‌చైర్ పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ, ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో మండల సర వ్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. విద్యుత్‌శాఖ, విద్యశాఖల అధికారుల పనితీరుపై మండలంలోని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో సర్వసభ్యసమావేశంలో గైర్హాజరు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు తీర్మానాలు చసినా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినా అధికారులలో మార్పు రావడంలేదని వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. పెన్షన్ల అంశంపై 57ఏళ్లకు పైబడిన వృద్ధులకు, అలాగే వికలాంగులకు, వితంతువులకు, బీడీల పెన్షన్లకు దరకాస్తు చేసుకున్నవారికి ఇవ్వాలని కోరారు. ఇంకా ఎవరైనా పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకునే వారు ఉంటే ఆగసు 31వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని ఎంపీడీవో వెల్లడించారు. సాదా బైనామాలపైన సర్పంచ్‌లు వివరణ కోరగా సాదాబైనామాలో భూములను పట్టాలు చేస్తామని చెప్పి రోజులు గడుస్తున్నా జరగడం లేదని, దీనిపై కలెక్టర్ తీర్మానం చేసి పంపించాలన్సిందిగా కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘురామకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఫీల్డ్ అసిస్టెంట్లు

**ఐనవోలు, ఆగస్టు17, ప్రభాతవార్త**



ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వం విధుల్లో తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల ఫీల్డ్ అసిసె ్టంట్లు బుధవారం ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను హన్మకొండలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు ఫీల్డ్ అసిస్టెంట్లు పుష్పగుచ్ఛం అందించి ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షులు కొలిపాక రాజు, ప్రధాన కార్యదర్శి కందిక కుమార్, జ్యోతి, ఎలేంద్ర, రాజేందర్, అక్బర్, యాదలక్ష్మి, రమ, అరుణ, సుశీల, పుల్లయ్య, కోటి ఉన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

### రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి దయాకర్‌రావు

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు17, ప్రభాతవార్త:**



స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పటల్ నందు 75వ స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేడాక్టర్ తాటికొండ రాజయ్య, జనగామ జడ్పీచైర్మన్, టీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఆరోగ్యానికి ఎంతోమేలు జరుగుతుందని, అదేవిధంగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమస్ఫూర్తితోనే ఆనాటి ఉద్యమ రథసారధి కేసీఆర్‌నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం చేపట్టి రాష్ట్రం సాధించకున్నామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. అనంతరం స్టేషన్‌ఘన్‌పూర్ తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్‌కు మంత్రి ధ్రువపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీఆర్‌డీఓ జి.రాంరెడ్డి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, డీఎంహెచ్‌వో ఎ.మహేందర్, సూపరింటెండెంట్ సుగుణాకర్‌రాజు, డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధీర్, సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పెంతల రాజ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్ శ్రీవాణి, డాక్టర్ రవిరాథోడ్, డాక్టర్ ప్రసన్నకృష్ణ, ఎస్ఐ శ్రవణ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదల బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే బీజేపి

### కాంగ్రెస్ టీఆర్‌ఎస్ పార్టీ భూ స్థాపితమే బీజేపి ఏకైక లక్ష్యం

### తెలంగాణ ప్రభుత్వం బీజేపి కార్యకర్తలను టార్గెట్ చేస్తుంది

**భీమదేవరపల్లి, ఆగష్టు 17, ప్రభాతవార్త**



దేశవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి బీజేపి పాటుపడుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. బుధవారం భీమదేవరపల్లి మండల బీజేపీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి హన్మకొండ బీజేపి జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలో భూస్థాపితం చేయడం బీజేపి ఏకైక లక్ష్యం అని కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ద్వారా గ్రామాల అభివృద్ధికి పాటుపడుతుందని పేర్కొన్నారు. టీఆర్ఎస్ పార్టీ బీజేపి కార్యకర్తలను కక్షపూరితంగా టార్గెట్ చేస్తున్నారని పేర్కొన్నారు. టీఆర్ఎస్ పార్టీ బీజేపీ కార్యకర్తలను కక్ష్యపూరితంగా టార్గెట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ చాడ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివన్న తీగల భరత్ సత్యనారాయణ బీజేపి జిల్లా ప్రదాన కార్యదర్శి మాచర్ల కుమారస్వామి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్ ముల్కనూర్ ఉపసర్పంచ్ సుద్దాల రఘు సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య మెట్టు అశోక్ రావు ఊసకోయిల కిషన్ మండల మహిళా మోర్చా అధ్యక్షులు అంబిర్ కవిత సారయ్య దుర్గా సింగ్ బుర్ర శివసాగర్ రాజు రమేష్ ఉప్పల కుమార్ సంపత్ శ్యామ్ వీరేందర్ రెడ్డి సాయి రవి వివేక్ దొంగల రణధీర్ రాజేందర్ కుమారస్వామి ఉదయ్ సదానందం రమేష్ పాల్గొన్నారు.

# పాఠశాల మూసివేసి శుభకార్యానికి వెళ్లిన ఉపాధ్యాయుడు

**చంద్రుగొండ, ఆగస్టు 17 - ప్రభాతవార్త:** వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు రెండో తేదీ నుంచి ఘనంగా ఉత్సవాలు జరపాలని ఉత్సవాల్లో ఎక్కడ తగ్గకుండా జరిగేలా అధికారులకు సైతం ఎలాంటి సెలవులు ఇవ్వకుండా అధికారులందరూ హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసి కార్యక్రమాలు చేపడుతుంటే మండలంలో అందుకు విరుద్ధంగా ఓ ఉపాధ్యాయుడు ఏకంగా ఆయన పని చేస్తున్న స్కూల్‌కు వచ్చి విద్యార్థులను సైతం ఇంటికి పంపించి ఏకంగా పాఠశాలకు తాళం వేసి ఖమ్మంలో జరుగుతున్న ఓ శుభకార్యంలో ప్రత్యక్షమై వార్తల్లోకెక్కిన ఉపాధ్యాయుడిపై ప్రత్యేక కథనం... వివరాల్లోకి వెళ్తే... చంద్రుగొండ మండలం వెంకట్యాతండా గ్రామ పంచా యతీ సామ్యాతండాలో ఐటీడీఏ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యా యుడు బుధవారం స్కూల్‌కి వచ్చి కొద్ది సమయం ఉన్న ఉపాధ్యాయుడు పక్కనే ఉన్న అంగన్‌వాడీ టీచర్‌కు ఇప్పుడే వస్తానని చెప్పిన ఉపాధ్యాయుడు వచ్చిన ఇద్దరు విద్యార్థులను ఇంటికి పంపించి



తాళం వేసి బయటికి వెళ్లినట్లు అంగన్‌వాడీ టీచర్ చెప్పిన సమాచారం. ఇదిలా ఉండగా ఆ ఉపాధ్యాయుడు ఖమ్మంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె విందు కార్యక్రమంలో రాజకీయ నాయకుడు వలే తెల్ల షర్టు తెల్ల ప్యాంట్ ధరించి పలు రాజకీయ నాయకులతో సంబరంలో మునిగిపోయాడు. అదే శుభకార్యానికి ఆ గ్రామానికి చెందిన పలువురు హాజరయ్యారు. అక్కడఆ ఉపాధ్యాయుడిని చూసిన గ్రామస్తులు అవాక్కయ్యారు. పాఠశాలలో ఉండాల్సిన ఉపాధ్యాయుడు శుభకార్యంలో ఉండటం ఏంటని ఆ ఉపాధ్యాయుడు ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అదే



విధంగా మీడియాకు సమాచారం ఇచ్చి ఇతనికి సహకరిస్తున్న వారిని అతనిపై చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులు దృష్టికి తెలపాలని మీడియాను ఆశ్రయించారు. ఇదే ఉపాధ్యాయుడు గతంలో కూడా పాఠశాలకు దుమ్మాకొట్టి పలు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు ఆరోపణలు వినపడు తున్నాయి. ఈ విషయమై ఆ ఉపాధ్యాయుడిని వివరణ కోరగా.. చంద్రుగొండ జిలాలన పరిషత్ పాఠశాలలో జరుగుతున్న ఆటల పోటీలలో డ్యూటీ వేసినట్లు ఉపాధ్యాయుడు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి నుంచి గంట పర్మిషన్ తీసుకొని ఖమ్మం శుభకార్యానికి వెళ్లిచ్చిట్లు తెలపడం గమనార్హం. వెంటనే జిల్లా అధికారి స్పందించి సదరు ఉపా ధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని, ఆయనకు సహకరిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా కలెక్టర్‌కు లికిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన ఆర్డీవో

**కొత్తగూడెం, ఆగస్టు 17 - ప్రభాతవార్త:**



స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం ప్రగతి మైదానంలో క్రీడా పోటీలను ఆర్డీవో స్వర్ణలత ప్రారంభించారు. మండల స్థాయి నుంచి వాలీబాల్, కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, లాంగ్‌జంప్, డివిజన్ స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. ఫైనల్ పోటీలు గురువారం జరుగుతాయని, విజేతలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని చెప్పారు.

## బెటాలియన్‌లో రక్తదాన శిబిరం

**మామునూర్, ఆగస్టు 17, ప్రభాతవార్త**




75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మామునూర్ పోలీస్ నాల్గవ, 4వ బెటాలియన్ క్యాంపులో రక్తదాన శిభిరంను రెడ్ క్రాస్ సొసైటీ వరంగల్ వారి సౌజన్యంతో బెటాలియన్‌కు చెందిన అధికారులు, మెడికల్ స్టాఫ్‌తో బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి 5వ బెటాలియన్ కమాండెంట్ పిజేపిసి చటర్జీ రక్తదాన శిభిరంను బెటాలియన్ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రెడ్ క్రాస్ ప్రతినిధి డాక్టర్ జె. కిషన్ రావు. శిభిరంలో దాదాపుగా 100 మంది పోలీసు అధికారులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ఎన్. పెద్దబాబు, అసిస్టెంట్ కమాండెంట్ డి.నరేందర్ రెడ్డి, రాంబాబు, వేణుగోపాల్ రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్‌లు శ్రీనివాసరావు, రమణ, సోమని, పోలీస్ అధికారులు సిబ్బంది, వైద్యుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవాల్లో భాగంగా చిత్రలేఖనం పోటీలు

### ఉత్సాహంగా పాల్గొన్న జేఎంజే కళాశాల విద్యార్థులు

### ఆకట్టుకున్న విద్యార్థులు గీసిన చిత్రాలు

**ధర్మసాగర్, ఆగస్టు 17, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా మండలంలోని కరుణాపురం జేఎంజే కళాశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థుల జాతీయ జెండాలను, భరతమాత, ఇండియా మ్యాప్‌లో భరత మాత లాంటి స్వాతంత్రానికి సంబంధించిన చిత్రాలను చాటుకున్నారు. అనంతరం ఉత్తమ పెయింటింగ్‌లు వేసిన విద్యార్థులకు కళాశాలప్రిన్సిపల్ సిస్టర్ విజయ బహుమతులు అందజేసి, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అయని సత్యశ్రీ, శారద, అనిత, సుశీల, రాజేందర్ రెడ్డి, బాల ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో రూ.2 కోట్లకు పైగా విద్యుత్ బకాయిలు

### - రూ.10 లక్షలు రికవరీ చేసిన అధికారులు

**చంద్రుగొండ, ఆగస్టు 17 - ప్రభాతవార్త:**



జిల్లాలోని ఎక్కువ విద్యుత్‌బకాయిలు ఉన్న మండలాల్లో చంద్రుగొండ ఒకటి. మండలంలో దాదాపు రూ.2 కోట్ల 25 లక్షల వరకు మొండి బకాయిలు రికవరీలో భాగంగా డీఈ విజయ్, ఏడీ యాసిన్‌ల ఆధ్వర్యంలో బుధవారం మండలంలో దాదాపు వంద మంది విద్యుత్ అధికారులతో అన్ని గ్రామాల్లో పర్యటించారు. మొండిబకాయిల రికవరీపై అధికారులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే రూ. 9 నుంచి రూ.10 లక్షల వరకు రికవరీ అయినట్లు చెప్పారు. అక్రమ కరెంట్ వాడుతున్న పలువురిపై రూ.లక్షకు పైగా జరిమానా విధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ... అక్రమ విద్యుత్ వాడటం చట్టరిత్యా నేరమని అన్నారు. అలాంటి వారిపై భారీ జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. అందులోని భాగంగా బుధవారం తనిఖీలు చేసి పలువురిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచితంగా 24 గంటల నాణ్యమైన కరెంట్ అందిస్తుందని, రైతులు తమ మోటార్లకు బిగించిన ఆటో స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించాలి సూచించారు. అలానే వారి మోటార్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఈ కార్యక్రమంలో స్థానిక విద్యుత్ అధికారులు ఏఈ దేవ, ఏఏవో తులసి, విజిలెన్స్ ఆర్‌టీఎం వింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్నారై ఫోరం ప్రెసిడెంట్

**పోచమ్మమైదానం, ఆగస్టు 17, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ ముద్దుబిడ్డ, లండన్ వరంగల్ ఎన్నారై ఫోరం ప్రెసిడెంట్, తూర్పు కాంగ్రెస్ నాయకులు, ఎల్బీనగర్‌కు చెందిన శ్రీధర్ నిల మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును హన్మకొండలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ జిల్లాలో జరిగిని బోనాల పండుగ విజయవంతంగా నిర్వహించడం పట్ల చర్చించడం జరిగిందని అలాగే కొండా మురళీధర్ రావును అభిమానించే అభిమానులు లండన్‌లో తెలుగు వారు చాలా వరకు ఉన్నారని తప్పక లండన్‌కు రావాలని ఆప్యాయంగా కొండా మురళీధర్ రావును శ్రీధర్ కోరగా త్వరలో తప్పక వస్తానని మామీ ఇచ్చారు.




## ప్రభుత్వ ఆస్పత్రుల్లో శానిటేషనన వర్కర్ల పెండింగ్ జీతాలు చెల్లించాలి

**పాల్వంచ, ఆగస్టు 17 - ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల నాలుగు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ కోరారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ముక్కంటేశ్వరరావు ఆస్పత్రి సూపరింటెండెంట్ సోమరాజు దొరను శానిటేషన్ కార్మికులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. కొత్త టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, గతంలో టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ కాల వ్యవధి పూర్తి అయిందని, మూడు నెలలు గడుస్తున్నా ఇంకా టెండర్ ప్రక్రియను ప్రారంభించలేదని అన్నారు. గత నాలుగు నెలల నుంచి వర్కర్ల జీతాలు చెల్లింలేదని, దీంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీసంశెట్టి పూర్ణచంద్రరావు, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, కనకదుర్గ, స్వరూపరాణి, నాగలక్ష్మి, యాకమ్మ, ప్రవీణ్, కృష్ణలు పాల్గొన్నారు.

## యోగ్యతా పత్రాలు అందజేత

**పాల్వంచ రూరల్, ఆగస్టు 17 - ప్రభాతవార్త:**



స్థానిక నవభారత్ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా సాధికార కేంద్రంలో టైలరింగ్, ఎంబ్రాయిడరీ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు బుధవారం యోగ్యతా పత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్వంచ తహసీల్దార్ రంగాప్రసాద్ పాల్గొని వారికి ఈ పత్రాలు అందించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు ఆర్థికంగా ఎదగాలని, కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లైజన్ ఆఫీసర్ ఖాదరేంద్రబాబు, అరుణ, వాసవీరాణి, అమ్ముద, ఎం.శ్రీనివాసరావు, వెంకట్‌లు పాల్గొన్నారు.

## దళిత విద్యార్థి దారుణహత్యను ఖండించండి

**చంద్రుగొండ, ఆగస్టు 17 - ప్రభాతవార్త:**




దళిత విద్యార్థి దారుణహత్యను ఖండించాలని కేవీపీఎస్ మండల కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఆ సంఘం కార్యాలయంలో బుధవారం బడుగు సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి రాయి రాజా మాట్లాడుతూ... భారతీయ విద్యా వ్యవస్థలో కుల మతోన్మాదం తాము దళిత వ్యతిరేకులమని రుజువు చేసిందని అన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన 9 ఏళ్ల బాలుడు ఇంద్రమేఘూల్వ ఉన్నత కులాల ఉపాధ్యాయుల కోసం కేటాయించిన కుండలో నీళ్లు తాగాడని టీచర్ నిర్దాక్షిణ్యంగా కొట్టడంతో చికిత్స పొందుతూ చనిపోయాడని అన్నారు. ఈ ఘటన రాజస్థాన్‌లోని జలరు జిల్లాలోని సరస్వతి విద్యా మందిరంలో జరిగిందని, ఈ ఘటనకు పాల్పడిన ఉపాధ్యాయులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మిర్యాల మోహన్‌రావు, ఎలమందల లక్ష్మణ్‌రావు, అశోక్, పవన్, వినోద్‌లు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం విజయవంతం

### - మణుగూరులో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వవిప్ రేగా, జిల్లా కలెక్టర్ అనుదీప్

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు17 :*

మణుగూరు మండలంలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం మణుగూరు వందపడకల ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. దీనిని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని, దీనిలో ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఈ నెల 22వ తేదీ వరకు వజ్రోత్సవాల్లో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మణుగూరు రక్తదాన శిబిరంలో 92యూనిట్లు సేకరించినట్లు జిల్లా వైద్యాధికారి కె.దయానందస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మణుగూరు, పినపాక ఎంపీపీలు కారం విజయకుమారి, గుమ్మడి గాంధీ, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు తహశీల్దార్ కె.నాగరాజు, సీఐ ముత్యం రమేష్, మున్సిపల్ కమిషనర్ మాధవి, ఎంపీడీవో వీరబాబు, ఎంపీవో వెంకటేశ్వరరావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ పంచెగిరి గిరిప్రసాద్, వైద్యులు డాక్టర్ పావని, డాక్టర్ ఉమ, ప్రోగామ్ అధికారులు డాక్టర్ చేతన్, డాక్టర్ శిరీష, డాక్టర్ నాగేంద్రప్రసాద్, డాక్టర్ సుజాత, ఎపిడియాలజిస్ట్ ఇమాన్యుయేల్, డాక్టర్ మణికంఠారెడ్డి, డాక్టర్ పావనిరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛందసంస్థల నిర్వాహకులు, ఆయాపార్టీల నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# పశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది

### - ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు17 :*

వరదల సమయంలో అధికారుల పాత్ర అభినందనీయమని, ఏవిధమైన ప్రాణనష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మున్సిపాలిటీలోని అన్నారం గ్రామంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌తో కలిసి ఉచిత పశువులదాణా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వరదసహాయక చర్యల్లో ముందుంటుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. పశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మంచి పచ్చిగడ్డి పశుగ్రాసం వేయడం వల్ల, దాణా వాడటంవల్ల పశువులు దృఢంగా ఉండటమేకాక పాల దిగుబడి కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. శ్రేష్టమైన పచ్చిగడ్డి వేస్తే పాలల్లో వెన్నశాతం కూడా ఎక్కువగా ఉంటుందని, దీనివలన రైతులకు లాభం వస్తుందన్నారు. ప్రతిఒక్కరు పశువైధ్యాధికారులు సూచనలు, సలహాల మేరకు పశువులకు దాణా వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ పురంధర్, ఏడీఏ తాతారావు, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు తహశీల్దార్ కె.నాగరాజు, మున్సిపల్ కమిషనర్ మాధవి, ఎంపీడీవో వీరబాబు, ఎంపీవో వెంకటేశ్వరరావు, డాక్టర్ సత్యప్రసాద్, డాక్టర్ శిరీష, డాక్టర్ సరస్వతి, డాక్టరన బాలకృష్ణ, మండల, పట్టణ టీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిరెడ్డి, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, రైతులు పాల్గొన్నారు.





# ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

### శిబిరంలో పాల్గొన్న ఉద్యోగ సంఘాలు
### రక్తదానం చేసిన పలువురు ఉద్యోగులు
### జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

*వైద్యవిభాగంఖమ్మం ఆగష్టు 17 ప్రభాతవార్త*

స్వతంత్ర భారత 75వ వజ్రోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ప్రారంభించారు. ఖమ్మం జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ దానాలు చేయటంలో రక్తదానాన్ని మించింది మరొకటి లేదని, అన్ని దానాలకన్నా రక్తదానం మిన్న అని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానంగా నిలవాల్సిన ఆవశ్యకతను కలెక్టర్ వివరించారు. ఉద్యోగులు, నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయటం శుభసూచకమన్నారు. ఈ శిబిరంలో 50 మంది వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు రక్తదానం చేసిన వారికి కలెక్టర్ సమక్షలో ప్రశంసాపత్రాన్ని సైతం అందుకున్నారు. శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం టిఎన్జీఓస్ జిల్లా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అబ్దుల్ హసన్, ప్రధాన కార్యదర్శి ఆర్.వి.ఎస్.సాగర్ మాట్లాడుతూ రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కలెక్టర్ వి.పి.గౌతమ్, కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున రక్తదాన శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఒ. డాక్టర్ బి.మాలతి, సూప రింటెండెంట్ బి.వెంకటేశ్వర్లు, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు నంద ˊగిరి శ్రీను, సామినేని రఘుకుమార్, మహిళా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి, స్వప్న, అశ్వని రెడ్డి, ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోడి లింగయ్య, డ్రైవర్ల సంఘం సెక్రటరీ వేణుగోపాల్, వివిధ శాఖల అనుబంధ సంఘాల ఉద్యోగ నాయకులు బుద్ధా రామకృష్ణ, కూరపాటి శ్రీను, మీరా, భాస్కర్, కత్తుల రవి, రమేష్‌బాబు, వెంకటేశ్వర్లు, అనిల్, బాలాజీ, కరణ్‌సింగ్, అబీబ్, జ్వాలా నర్సింహారావు, రఘునాథపాలెం యూనిట్ అధ్యక్షురాలు బాలాబత్తుల సాయిశరణ్మయి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స ఫోరం సెక్రటరీ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.



# విలియం కెరీ నేత జన్మదినోత్సవ వేడుకలు

*స్తంభాద్రి ఆగష్టు 17 ప్రభాతవార్త*

జిల్లా పాస్టర్స్ వింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనార్టీ మహాసేన ఆధ్వర్యంలో బుధవారం విలియం కెరీ నేత జన్మదినోత్సవ వేడుకలు



నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ ప్రాంతంలో ఘనంగా జరుపుకున్నారు. ఎస్.ఎస్.బి.ఎం. మహాసేన జాతీయ కార్యదర్శి క్రిష్టియన్స్ పాస్టర్స్ విభాగానికి చెందిన ఎం.తిమోతి అధ్యక్షతన వేడుకలను నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు మందా సంజీవరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విలియం కెరీ ఒక నేత పనివాడిగా జన్మించి ఇంగ్లాండ్‌లో సౌకర్యాలు సరిగా లేక క్రీస్తును వెంబడిస్తూ ముందుకు సాగారన్నారు. ఆయన జన్మ ప్రస్థానంలో కౌంగారి నేషనల్ చర్చిలో చెప్పులు కుట్టే పనివాడిగా చేరి అక్కడ నివాసం ఏర్పాటు చేసుకుని సత్యం కొరకు ఆధ్యాత్మిక దాహం తీర్చేందుకు ప్రతిరోజు ఐదు మైళ్ల దూరం నడిచిన సందర్భాలను గుర్తుచేసుకున్నారు. ఆ తర్వాత నీటి బాప్టీషియం పొంది రెండు సంవత్సరాల పాటు పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేసి నిస్వార్థ సేవలను ప్రజలకు అందించి చరిత్ర విశ్వాసులుగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. రాష్ట్ర కన్వీనర్ ఎన్.బాలస్వామి, ఎస్.ఎస్.వి.ఎం. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నందిపాటి అశోక్, ఉపాధ్యక్షులు జోసెఫ్ నాయక్, బి.సిసెల్ అధ్యక్షులు వెగ్గళం ఇమ్మాన్యుయేల్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె.ఇసాక్, మహిళా అధ్యక్షురాలు డి.కళ్యాణి, ఖమ్మం టౌన్ ఎస్టీసెల్ అధ్యక్షులు టైటాస్, టౌన్ అధ్యక్షులు ఎం.సురేష్, వైరా నియోజకవర్గ అధ్యక్షులు ఎల్.జీవరత్నం సలహాదారులు చిన్ని డేవిడ్, కూరపాటి శామ్యూల్, ఏ.సురేష్, సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన గిరిజన మహిళలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు17 :*

మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన మహిళలు బుధవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి గ్రామంలో ప్రభుత్వభూమిని కొందరు ఆక్రమించి అమ్ముకోవాలని చూస్తున్నారని, ప్రభుత్వభూమి గిరిజనులకే చెందాలని ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళనచేసి గుడిసెలు వేసుకుంటే స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారని, విచారణ జరిపి ఇండ్ల స్థలాలు లేనివారికి స్థలాలు ఇప్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుట్టమల్లారం మహిళా జేఏసీ, ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు కృష్ణవేణి, కాంతమ్మ, పుష్పలత, రాజమ్మ, స్వాతి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిష్ణాతులైన రిసోర్స్ పర్సన్‌లను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి

## -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం, ప్రభాతవార్త :
ఈ విద్యాసంవత్సరంలో గిరిజన సంక్షేమ శాఖలలోని ఆశ్రమ పాఠశాల మరియు ప్రైమరీ స్కూల్‌లో ఇంగ్లీష్ పాఠశాలలుగా అనువధించినందున సంబంధిత ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎం, సబ్జెక్టు టీచర్లకు, ప్రత్యేకమైన శిక్షణ నిష్ణాతులైన రిసోర్స్ పర్సన్‌లను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం నాడు తన ఛాంబర్‌లో వోఎస్‌డీ రామ్‌లాల్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని, ఏసీఎంవోతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ఇంగ్లీష్‌లో సులభంగా విద్యాబోధన చేయడానికి సంబంధిత ప్రైమరీ స్కూల్ ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎం, సాంఘిక, సామాన్య, ఇంగ్లీష్, గణిత శాస్త్రంకు సంబంధించిన సబ్జెక్టు టీచర్లకు ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వాలని, వచ్చే సెప్టెంబర్ 1 నుండి శిక్షణ తరగతులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని ఆయన అన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో, డిజిటల్ కాంటెంట్ అనగా టీవీల ద్వారా ఆన్‌లైన్‌లో విద్యాభోధణ చేయడానికి పాఠశాలల వారిగా వివరాలు సేకరించి కమీషనర్, గిరిజన సంక్షేమ కార్యాలయం హైద్రాబాద్‌కు ప్రతిపాదనలు పంపించాలని, ఏసీఎంవో రమణయ్య ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. ఇంగ్లీష్ మీడియంలకు సంబంధించిన శిక్షణ ఉపాధ్యాయులకు ప్రతి రోజు ముఖ్యంగా వర్క్‌బుక్ ఏ విధంగా నిర్వహించాలో శిక్షణ ప్రత్యేకంగా ఇవ్వాలని, అదేవిధంగా ఉపాధ్యాయులను ఇంగ్లీష్‌లో నిష్ణాతులుగా తయారు చేయడానికి, ఇంగ్లీస్ వర్క్‌బుక్, అవసరమైతే బయట నుండి కొనుగోలు చేయాలని, ఇంగ్లీష్‌లో మాత్రం ఫ్యాకల్టీలను బయట నుండి నియమించాలని, ఈ విద్యా సంవత్సరంలో రెండు, మూడు దఫాలుగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలన్నారు. సబ్జెక్టు టీచర్లు తమ సబ్జెక్టులను ఇంగ్లీష్‌లోనే బోధించే విధంగా తప్పనిసరిగా శిక్షణ ఇవాల్లని, సబ్జెక్టు టీచర్లందరూ శిక్షణలో పాల్గొనేలా సంబంధిత విద్యాదికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ రాంలాల్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవీ, ఏసీఎంవో రమణయ్య, పాల్గొన్నారు.



# నెమ్మదిగా నీటి ప్రవాహం తగ్గుతున్న గోదారమ్మ

భద్రాచలం, ప్రభాతవార్త :
తెలంగాణ వ్యాప్తంగా నదిపరివాహక ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు గత మూడు రోజుల నుండి గోదావరి రోజురోజుకు పెరుగుతూ ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తుంది. మంగళవారం రాత్రి 8 గంటలకు 53 అడుగులకు చేరి 14,26,684 క్యాసెక్కుల వరద వేగంగా గోదావరి వరద ఉధృతి పెరిగింది. దీంతో అధికారులు మూడవ ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. అదేవిదంగా మంగళవారం రాత్రి 9 గంటలకు మరో 53.20 అడుగులు, రాత్రి 10 గంటలకు 53.40 అడుగులకు రాత్రి బుధవారం ఉదయం 7 గంటలకు 54.50 అడుగులకు 9 గంటలకు 54.60 అడుగులకు చేరి మధ్యాహ్నం 3 గంటల వరకు 15,08,617 క్యాసెక్కుల వరద నీటితో సుమారు 5 గంటల పాటు తటస్థంగా ప్రవహించింది. బుధవారం మధ్యాహ్నం 4 గంటలకు 54.50 అడుగులకు సాయంత్రం 6 గంటల సమయంలో 54.40 అడుగులకు చేరి 14,97,425 క్యాసెక్కుల నీటి ప్రవాహంతో క్రమేపీ తగ్గుముఖం పట్టింది. దీంతో మూడవ ప్రమాద హెచ్చరిక కొనసాగుతూనే ఉంది. 53 అడుగుల దిగువకు చేరితే మూడవ ప్రమాద ఉపసంహరించడం జరుగుతుందని అధికారులు తెలియజేస్తున్నారు. దీంతో గోదావరి నీటి ప్రవాహం మళ్ళీ పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు ప్రజలందరూ అప్రమత్తంగా చేస్తే ఈ విపత్తును ఎదుర్కోవడానికైనా సిద్ధంగా ఉండాలని, ప్రజలు అధైర్య పడవద్దని, వరద ప్రవాహ ప్రాంతాలలో ప్రజలను రానివ్వకుండా పోలీసులు ఆంక్షలు విధించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలియజేశారు. జాలర్లు చేపల పట్టడానికి, ఈతకు వెళ్ళరాదని సూచించారు. ముంపు ప్రాంత ప్రజలు లోతట్టు ప్రాంతాల నుండి పునరావాస కేంద్రాలకు వెళ్ళాలని తెలిపారు. గత నెలలో వచ్చిన వరదల కారణంగా సర్వం కోల్పోయిన లోతట్టు ప్రాంత ప్రజలు అనుక్షణం ఏం జరుగుతుందోననే ఆందోళనతో కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. దుర్వాసనతో, దోమల స్వైరవిహారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



# ఉపాధ్యాయులకు అర్థమయ్యే రీతిలో ఇంగ్లీష్ భోధనపై శిక్షణ

## -ఓఎస్‌డీ రాంలాల్

భద్రాచలం, ప్రభాతవార్త :
గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పనిచేయుచున్న హై స్కూల్ సంబంధించిన సబ్జెక్టు టీచర్లకు ఇంగ్లీష్ భోధన సక్రమంగా నిర్వహించేలా ఇంగ్లీష్ ఎనర్చ్‌మెంట్, లాంగ్వేజ్ శిక్షణ ద్వారా సులభంగా అర్థమయ్యేలా శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఓఎస్‌డీ రాంలాల్ అన్నారు. బుధవారం ఐటిడిఏ ప్రాంగణంలోని యువజన శిక్షణ కేంద్రంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఎన్రిచ్మెంట్ కోర్సుకు సంబంధించిన శిక్షణలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవీతో కలిసి శిక్షణలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆశ్రమ పాఠశాలలో పనిచేయుచున్న సబ్జెక్టు టీచర్లు గణితం, ఫిజికల్ సైన్స్, బయోసైన్స్, సాంఘిక శాస్త్రం సబ్జెక్టులలో ఇంగ్లీష్‌లో విద్యాభోధన విద్యార్థిని, విద్యార్థులకు అర్థమయ్యేలా ఎలా బోధించాలో పవర్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతం ఇంగ్లీష్‌కు సంబంధించిన వర్క్ బుక్స్‌ను సులభతరంగా అర్థం చేసుకుని నేర్చుకుంటే వారికి సంబంధించిన సబ్జెక్టులు ఇంగ్లీష్‌లో భోధన చేయడం ఏ మాత్రం కష్టం కాదని, శిక్షణలో రిసోర్స్ పర్సన్ పదాలు ఏ విధంగా భోధిస్తున్నారో సంబంధిత సబ్జెక్టు టీచర్లు పూర్తిస్థాయిలో అర్థం చేసుకుంటే సంబంధించిన సబ్జెక్టులను ఇంగ్లీష్‌లో సులభంగా విద్యార్థులకు బోధించవచ్చుని ఆయన అన్నారు. అనంతరం సంబంధిత రిసోర్స్ పర్సన్లు, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని తదితరులు పవర్ ప్రజెంటేషన్ ద్వారా సబ్జెక్టు టీచర్లకు, ఇంగ్లీష్‌లో భోధన సంబందించిన దృశ్యాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవీ, ఏసీఎంవో రమణయ్య, జీసీడీవో అలివేలు మంగతాయారు, సీఆర్పీలు, సబ్జెక్టు టీచర్ల పాల్గొన్నారు.




# సాధన గ్రౌండ్‌లో క్రికెట్ పోటీలు

## - పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్

కొత్తగూడెం, ఆగస్టు 17 - ప్రభాతవార్త:
స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా బుధవారం రామవరంలోని సాధన గ్రౌండ్‌లో ప్రెస్, రెవెన్యూ, పోలీస్, స్థానిక సంస్థలు,





న్యాయవాదులకు ఫ్రీడం కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించినట్లు కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ప్రెస్‌కి స్థానిక సంస్థల మధ్య జరిగిన పోటీల్లో స్థానిక సంస్థల టీమ్ విజయం సాధించగా, న్యాయవాదులకు, పోలీసులకు జరిగిన మ్యాచ్‌లో పోలీస్ జట్టు విజయం సాధించింది. తదుపరి రెవెన్యూ, స్థానిక సంస్థల మధ్య జరిగిన మ్యాచ్‌లో స్థానిక సంస్థల జట్టు విజయం సాధిం చింది. ఫైనల్ పోటీలు స్థానిక సంస్థలు, పోలీస్ జట్ల మధ్య హోరాహోరీగా జరిగింది. స్థానిక సంస్థల జట్టులో కలెక్టర్ పాల్గొని క్రికెట్ ఆడారు. బ్యాటి ంగ్‌తో పాటు బౌలింగ్ కూడా చేసి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. విజేతలకు కలెక్టర్ అనుదీప్ ట్రోఫీలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్, డీఆర్వో అశోక్ చక్రవర్తి, కమిషనర్లు నవీన్‌కుమార్, శ్రీకాంత్, సీఐలు రాజు, ఏఆర్ ఆర్ఐలు కామరాజు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో రక్తదాన శిబిరాలు

కొత్తగూడెం, ఆగస్టు 17 - ప్రభాతవార్త:
వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో



బుధవారం రక్తదాన శిబిరాలు నిర్వహించినట్లు డీఎంహెచ్ఓవో డాక్టర్ దయానందస్వామి తెలిపారు. కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, మణుగూరు, అశ్వారావుపేట, ఇల్లెందులో రక్తదాన శిబిరాలు నిర్వహించామన్నారు. పాల్వంచలో 80 యూనిట్లు, అశ్వారావుపేటలో 73 యూనిట్లు, మణుగూరులో 92 యూనిట్లు, ఇల్లెందులో 80 యూనిట్లు, భద్రాచలంలో 87 యూనిట్లు మొత్తం జిల్లాలో 412 యూనిట్ల రక్తం సేకరించామన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, కలెక్టర్ అనుదీప్, వైద్యులు నాగేంద్రప్రసాద్, సుజాత, ఎపిడియాలజిస్టు ఇమ్మానుయేల్, డాక్టర్ మణికంఠారెడ్డి, పావని రెడ్డి, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, మోహన్‌లు పాల్గొన్నారు.

# అధైర్యపడవద్దు .. అప్రమత్తంగా ఉండండి

## -బూర్గంపహాడ్ తహసిల్దార్ భగవాన్‌రెడ్డి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
గోదావరి వరదల వల్ల ఎవరూ అధైర్య పడవద్దని, అప్రతమతనంగా ఉండాలని బూర్గంపహాడ్ తహసిల్దార్ భగవాన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లోని లోతట్టు ప్రాంతమైన ఎస్సీ కాలనీను తహసిల్దార్ పరిశీలించారు. ఈ క్రమంలో గోదావరి వరద వల్ల తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని, కాలనీ వాసులు తహసిల్దార్‌కు మొర పెట్టారు. గోదావరి వరదల వలన వ్యవసాయ కూలీ పనులు లేక తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని, సురక్షితమైన ప్రాంతాల్లో ఇళ్ళస్థలాలు ఇస్తే తాము అక్కడకు వెళ్ళామని వారు తహసిల్దార్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ .. గోదావరి వరద మరో రెండు, మూడు అడుగులు వచ్చి మరలా తగ్గుముఖం పడుతుందని, ఎవరూ అధైర్యపడవద్దని ఆయన అన్నారు. ముంపు వాసులకు ఇళ్ళ స్థలాల విషయంలో జిల్లా ఉన్నతాధికారులకు ఈ సమస్యను వివరిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ వాసులు తోకల రవిప్రసాద్, తోక ల నాగరాజు, నందిపాటి పండు, బండ్ల తులశమ్మ, సుహాసిని, పాల్గొన్నారు.



# తమకు న్యాయం చేయాలంటూ కలెక్టర్‌కు విన్నపం

*మణుగూరు రూరల్, ప్రభాతవార్త:*
మణుగూరు మండల కేంద్రంలోని గుట్టమల్లారం నిరాశ్రయులైన గిరిజన మహిళల జెఏసి సంఘాల సభ్యులు బుధవారం స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా బుధవారం మణుగూరు విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ను కలిసి తమకు నా య్యయం చేసి ఇళ్ల స్థలాలు ఇప్పించాలంటూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ..మండల పరిధిలోని గుట్టమల్లారం గ్రామ శివారు బంచరాయి భూమి సర్వే నెం 49బై39బై4 చరాయి భూమిని 10 సంవత్సరాల క్రితం పోడు కొట్టుకోగా..ఫారెస్ట్ అధికారులు తొలుత తమదని తర్వాత ప్రభుత్వం వారికి అప్పగించారన్నారు. అట్టి భూమిని ప్రభుత్వం భూమిగా గుర్తించి అందులో రైతు వేదిక,పల్లె దవాఖాన,పల్లె ప్రకృతి వనంగా మార్చారన్నారు. కాని కొంతమంది టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ భూమిని బడాబాబులకు అమ్మి సోమ్ము చేసుకోవాలని చూడటంతో గత నెల జూలై 9వ తేదీ నుంచి 35 రోజుల పాటు ఎడతెరపని వర్షాలను సైతం లెక్క చేయకుండా నిరాహార దీక్షలు చేయడంతో..



స్థానిక తహశీల్దార్,ఆర్ఐలు సర్వేయర్,కలెక్టర్ మీ ఆదేశాలతో ప్రభుత్వ భూమిగా బోర్డు పెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూమి గిరిజనులకు చెందాలని ఆదివాసి జెఏసి సంఘాల ఆధ్వర్యంలో గుడిసెలు వేస్తుంటే స్థానిక పోలీసులు,రెవిన్యూ సిబ్బంది దాడి చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడి చేసిన అధికారులపై విచారణ చేపట్టి తమకు నా య్యయం చేసి ఇళ్ళ స్థలాలు ఇప్పించాలని ఆదివాసి గిరిజన సంఘాలు,మహిళా జెఏసి నాయకులు కె. కృష్ణవేణి,కాంతమ్మ,పుష్పలత,రాజమ్మ,స్వాతి,జ యమ్మ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

**కాంగ్రెస్,బిజేపి నాయకుల మద్దతు**

నిలవ నీడ లేని పేద గిరిజనులు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటున్న సమయంలో



రెవిన్యూ,పోలీస్ అధికారులు గిరిజనులపై దౌర్జన్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గురిజాల గోపి,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పున్నం బిక్షపతి,పట్టణ అద్యక్షులు లింగంపల్లి రమేష్ తెలిపారు. బుధవారం గుట్టమల్లారం ఘటన స్థలానికి చేరుకున్న నాయకులు మాట్లాడుతూ..పినపాక ఏజెన్సీ ప్రాంతమైనా కూడా గిరిజనులకు ఉండడానికి ఇంటి స్థలాలు లేని పరిస్థితి ఉందని తక్షణమే ప్రభుత్వ అధికారులు విచారణ జరిపి ఇందు ్లలేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు పంఫిణి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మతేజ,గుంటక వెంకటేశ ్వర్లు, రాజారావు తదితరులు పాల్గొని గిరిజనులకు సంఘీభావం తెలిపారు.

## ఎంపీవో, ఎంపీడీవోలకు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు17 :*
మణుగూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోటా వీరబాబు, మండల పంచాయతీ అధికారి పల్నాటి వెంకటేశ్వరరావులు ఆగస్టు 15న ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు అందుకున్న సందర్భంగా మణుగూరు మండల ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు గాజుల రమ్య, కణితి బాబూరావు, మచ్చా సమ్మక్క, సర్పంచ్‌లు బచ్చల భారతి, ఏనిక ప్రసాద్, పాల్వంచ ఈశ్వరమ్మ, బొగ్గం



రజిత, కొమరం జంపేశ్వరి, కారం ముత్తయ్య, కాయం తిరుపతమ్మ, కుర్సం రాంబాబు, తాటి రామకృష్ణ, మండల టీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు మత్యం బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా యేవ విజ్ఞానం: బట్టు సాంబయ్య

*నల్లబెల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త*
నాటి పెద్దలు చెప్పిన సూక్తి విద్యా యేవ విజ్ఞానం అని విద్యతోనే ప్రతి మనిషికి అనేకమైన విజా ్ఞనం పెరుగుతుందని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి, ఉత్తమ సామాజిక సేవా సార్వభౌమ అవార్డు గ్రహీత బట్టు సాంబయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో శాఖ గ్రంథాలయం ఇన్‌చార్జి రాపాల లక్ష్మినారాయణకు బుదవారం అక్షర జ్ఞాన సత్యాలు అనే పుస్తకంతో పాటు పలు సాహిత్య పుస్తకాలు, మేదో సంపత్తిని పెంచే వివిధ రకాల పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ విజ్ఞానం పెంపొందించుకోవడానికి ఉపయోగపడే దేవాలయాలు గ్రంథాలయాలని అలాంటి గ్రంథాలయాలను నేటి యువత సద్వినియోగ పర్చుకొని పోటీ పరీక్షకు సంబందించిన పుస్తకాలను ఎంచుకొని ఆ పుస్తకాలలో ఉన్న సారాంశాలను కష్టపడి ఇష్టంగా చదువుకోవాలని ఆయన సూచించారు. ఎంతటి వారికైనా విద్యతోనే కావాల్సినంత విజ్ఞానం పెరుగుతుందని మానవాలికి లక్ష్యం చేరుకోవాలంటే కేవలం విద్యతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం పలు పుస్తకాలను ఆయన



గ్రంథాలయానికి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు లెంకపల్లి మాజీ సర్పంచ్ గన్నెబోయిన చేరాలుగౌడ్, మామిండ్ల ఐలయ్య, చైల్డ్‌ఫండ్ కోఆర్డినేటర్ కుమారస్వామి, వికలాంగుల హక్కుల పోరాట సమితి, మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్, సామల వీరన్న, ఓదెల రవి, లక్ష్మణ్, అరుణ, ఆకుల మధు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రంథాలయ పాటకులు బట్టు సాంబయ్యను అభినందించారు.

# రెజోనెన్స్ ఎస్.వి.ఎం.లో కృష్ణాష్టమి వేడుకలు

*ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 17 ప్రభాతవార్త*
శ్రీనివాసనగర్‌లోని రెజోనెన్స్ ఎస్.వి.ఎం. పాఠశాలలో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. బాలబాలికలు చూపరులను ఆకట్టుకునేలా బాలికలు గోపికల వేషధారణ, బాలురు కృష్ణుని వేషధారణలో అదరగొట్టారు. విద్యార్థినిలు కోలాటం ఆడుతూ నృత్యప్రదర్శన చేశారు.విద్యార్థినీ విద్యార్థులు ఉట్లు కొట్టి వేడుకను ఘనంగా నిర్వహించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే ఈ వేడుకలు పాఠశాలలో నిర్వహించటం విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మక తను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పాఠశాల యాజమాన్యం ఆర్.వి.నాగేంద్రకుమార్, నీలిమ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపల్ యం.ప్రసాద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యా ర్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్లస్థలాలు పంపిణీ చేయాలి



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు17 :*
ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్లస్థలాలు పంపిణీ చేయాలని భారతీయ జనతాపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పున్నం భిక్షపతి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలంలోని గుట్టమల్లారం గ్రామంలో నిరుపేద గిరిజనులు ప్రభుత్వభూముల్లో ఏర్పాటుచేసుకున్న ఇండ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. నిలువనీడలేని గిరిజనులు ప్రభుత్వభూముల్లో గుడిసెలు వేసుకుంటే రెవెన్యూ, పోలీస్ అధికారులు వారిపై దౌర్జన్యంచేసి ఇండ్లను తొలగించే ప్రయత్నం చేశారని, మహిళలు అనిచూడకుండా వారిపై అధికారులు చేసిన దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా గిరిజనులపై పెట్టిన కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. నిరుపేద గిరిజనులకు బీజేపీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, యువమోర్చా జిల్లా అధ్యక్షులు బ్రహ్మతేజ, నాయకులు గుంటక వెంకటేశ్వర్లు, వాకా రాజారావు, వీర రమేష్ పాల్గొన్నారు.

## ఆదివాసీలపై పెట్టిన అక్రమకేసులు ఎత్తివేయాలి



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు17 :*
మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని ప్రభుత్వభూముల్లో గుడిసెలు వేసుకున్న ఆదివాసీలపై పెట్టిన అక్రమకేసులు వెంటనే ఎత్తివేయాలని తుడుందెబ్బ మండల అధ్యక్షులు పడిగె నారాయణ డిమాండ్ చేశారు. ఆయన బుధవారం గుట్టమల్లారం గ్రామంలో ఆదివాసీలు నిర్మింకున్న ఇండ్లను సందర్శించి మాట్లాడారు. ఆదివాసీలు ఇండ్లు నిర్మించుకుంటే అక్రమంగా పోలీసులు మహిళలపై దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మహిళలపై దాడిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఏజెన్సీ 1/70పరిధిలోని గుట్టమల్లారం గ్రామం సర్వే నెంబర్ 49/1 ప్రభుత్వభూమి అన్యాక్రాంతమవుతుందన్నారు. ఇండ్లు లేని నిరుపేద మహిళలు గుడిసెలు వేసుకుంటే పోలీసులు, రెవెన్యూ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి నాగేశ్వరరావు, కారం కోటి, కొమరం కృష్ణవేణి, పాయం రాజమ్మ, కణితి కాంతమ్మ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ఇరానీ టీస్టాల్‌ను ప్రారంభించిన ఎర్రబెల్లి ప్రదీప్

*పోచమ్మమైదానం, ఆగష్టు 17, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్‌లోని కొత్తవాడ 80 ఫీట్ రోడ్డు నందు చిల్ ఔట్ ఇరానీ టీస్టాల్‌ను ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మంచి లాభదాయక వ్యాపారం టీస్టాల్ వ్యాపారం అని అందరికీ నచ్చేలా రుచికరమైన ఇరానీ చాయ్ అందించినప్పుడే వ్యాపారం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి, మాజీ కార్పోరేటర్ యెలుగం శ్రీనివాస్, చిప్ప వెంకటేశ్వర్లు, ఫక్రుద్దీన్, పంగ దయానంద్, ఎర్రబెల్లి అభిమానులు రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణి



<u>చెన్నారావుపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త</u>

చెన్నారావుపేటలో మృతుల కుటుంబాలకు గురువారం బియ్యం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. బాదిత కుటుంబాలను టిఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్య పరామర్శించగా ఆయన ఆదేశాల మేరకు టిఆర్ఎస్ నాయకులు వారి కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, కుసుమ నరేందర్, వరంగంటి సంతోష్, కుమారస్వామి పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణి

<u>నర్సంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త</u>



స్థానిక ముగ్దుంపురం పాఠశాల విద్యార్థులకు ఆడెపు రవీందర్, గడ్డ మీది శ్రావణ్‌లు నోట్ పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెండ్యాల జో్యతి ప్రభాకర్, నోడల్ అధికారి గుడిపూడి రాంచందర్‌రావు, ఎస్ఎంఎసీ చైర్మన్ చీకటి ప్రసాద్, వార్డు నెంబర్‌లు పెండ్యాల సదానందం,మాజీ ఎస్ఎంసీ చైర్మన్ జూలూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి షేక్ రహీంపాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.సదాశివన్, కేచందర్, ఆర్.శైలజ, రోహిణి విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని విజయవంతం చేయాలి



<u>నర్సంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త</u>

సర్దార్ సర్వాయిపాపన్న 372వ జయంతి ఉత్స వాలను విజయవంతం చేయాలని గౌడ అఫిషియల్ ప్రొఫేషనల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా కోశాధికారి అనంతుల రమేష్‌గౌడ్ తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్స వాలు జరుగనున్న నేపథ్యంలో నర్స ంపేట పట్టణంలో గౌడ అఫీషియల్ ప్రొఫేనల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రామగాని సుధాకర్‌గౌడ్ అధ్యక్షతన గోపా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్స వాలను గ్రామ గ్రామాన జరుపుకోవాలని తెలిపారు. గోపా ఆధ్వర్యంలో నర్స ంపేట పట్టణంలో జయంతి ఉత్స వాలను నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి గౌడ కులస్తులు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డకొండ పవిత్రన్‌గౌడ్, వడ్లకొండ సతీష్‌గౌడ్, వడ్డకొండ రాజేష్‌గౌడ్, వడ్డకొండ శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

<u>నెక్కొండ, ఆగస్టు 17, ప్రభాతవార్త</u>



నెక్కొండ మండల తెరాస పార్టీ నాయ కులు తాటిపల్లి శివకుమార్ తండ్రి తాటిపెల్లి మార్కం డేయ సంవత్స రిక కార్య క్రమానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పెద్ది స్వప్న నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ హరికిషన్, ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ కొమ్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సంగాని సూరయ్య, కొమ్ము రమేష్‌యాదవ్, అబ్దుల్‌నబీ, కారింగుల సురేష్, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదోమైలుతండాలో ఉచిత వైద్యశిబిరం



<u>టేకులపల్లి,ఆగస్టు 17 ప్రభాతవార్త:</u>

మండల పరిధిలోని తొమ్మిదోమైలు తండాలో విషజ్వరాలు ప్రబలడంతో సులానగర్ పిహెచ్‌సి వైద్యాధికారి విరుగు నరేష్ ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిభిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిభిరంలో 63మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, జ్వరంతో బాధపడుతున్న 14మందికి రక్త పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణి చేశారు. ఆనంతరం వైద్యాధికారి నరేష్ వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు సీజన్‌లో తీసుకోవాల్సి జాగ్రతను గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జర్పులా బిచ్చానాయక్, పంచాయతీ కార్యదర్శి, వైద్యాశాల సిబ్బంది విజయ, బండి వెంకటేవ్వర్లు, ఎఎన్ఎం ఎల్లమ్మ, లక్ష్మి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చట్టబద్ధమైన హక్కులకు కార్మికులందరు ఏకం కావాలి

<u>టేకులపల్లి,ఆగస్టు 17 ప్రభాతవార్త:</u>

చట్టబద్ధమైన హక్కులకు కార్మికులందరు ఎకమై ఉద్యమాలకు సిద్ధం కావాలని తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఎల్ మారుతిరావు పిలుపు నిచ్చారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా మోటర్ రంగంలో, డ్రైవర్లు, క్లీనర్లు చదువుతో సంబందం లేక అనేక మంది పనిచేస్తున్నారని, రవాణా చేసే ట్రక్కు డ్రైవర్లు, క్లీనర్ల భార్య బిడ్డలకు దూరంగా ఆరచేతిలో ప్రాణాలను పెట్టుకొని డ్యుటిలు చేస్తున్నారని అన్నారు. 1988 మోటర్ వాహనాల చట్టానికి సవరణలు చేస్తూ మోడి ప్రభుత్వం 2019లో 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని ఆ కోడ్‌లను 19 రాష్ట్రాలు వ్యతిరేకించాయని అన్నారు. ఆ కోడ్‌లు డ్రైవర్లను దోషులుగా చేస్తూ కఠిన శిక్షలు తెచ్చిందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ చట్టపరమైన హక్కులకు, సమాన వేతన సౌకర్యాలకు రక్షణ కోరకు కార్మికులందరు ఎకం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## భట్టిని కలిసిన టీఆర్ఎస్ నాయకుడు వాసు



<u>ఇల్లందురూరలల్,,ప్రభాతవార్త:</u>

పట్టణ టీఆర్ఎస్ నాయకుడు మాజీ కౌన్సిలర్ యలమందల వాసు బుధవారం సింగరేణి గెస్టు హౌజ్‌లో సీఎల్పీ బృంధం నాయకుడు భట్టి విక్రమార్కను కలవటం తీవ్ర చర్చకు దారి తీసింది.మున్సి పల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకేటేశ్వర్లుకు ప్రధాన అనుచరుడుగా ఉన్న వాసు అయ నను కలవటం అక్కడి నాయకులను సైతం ఆశ్చర్యానికి గురిచేసింది ఇప్పటికే మున్సి పల్ అధికార టీఆర్ఎస్ పాలకవర్గంలో అంతర్గత విభ దాలు రెండుగా చీలిపోయి చైర్మన్ వర్గంగా,అసమ్మతి వర్గంగా చీపో య్యారు.ఈక్రమంలో చైర్మన్ డివి వర్గంలో ప్రధాన అనుచరిడా కొనసాగుతున్నా వాసు కాంగ్రెస్ సీఎల్పీ నాయకుడనిఇ కలవటం ఇటి టీఆర్ఎస్,అటు కాంగ్రెస్ నాయకులను విస్మయానికి గురిచేసింది.

## వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు



<u>నల్లబెల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త</u>

నల్లబెల్లి మండల వైస్‌ఎంపిపి, ఆర్యవైశ్యసంఘం జిల్లా అధ్యక్షుడు గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా కూతురు వివాహానికి బుదవారం హాజరైన నర్స ంపేట ఎమ్మెలే ్య పెద్ది సుదర్శన్‌రెడ్డి, జడ్పిటిసి పెద్ది స్వప్న దంపతులు, ఆ నూతన వదూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట సునిత ప్రవీణ్‌గౌడ్, ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, కార్యదర్శి కోటి లింగాచారి, మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, మాజీ వైస్‌ఎంపిపి పాలెపు రాజేశ్వర్‌రావు, క్లస్టర్ ఇన్‌చార్జిలు హింగ్లె శివాజీ ఉన్నారు.




## ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు



<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వతంత్ర భారత వజ్రోత్స వ వేడుకల్లో భాగంగా బుధవారం ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరంలో పలువురు యువకులు రక్తాన్ని దానం చేశారు. రక్తదాన శిబిరంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, ఇల్లెందు మున్సి పల్ వైస్‌చైర్మన్ సయ్యద్ జానీపాషా, ఇల్లెందు డిఎస్‌పి రమణమూర్తి, సీఐ బానోత్ రాజు, ఇల్లెందు ప్రభ్తువ వైద్యురాలు డాక్టర్ సంధ్యారాణి, రైతు సమన్వయ కమిటీ సలహాదారు పులిగండ్ల మాధవరావు, టీఎంఆర్ఈఎస్ జిల్లా అధ్యక్షుడు మేకల శ్యామ్‌మాదిగ, మండల పరిషత్ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, ఆరోవార్డు కౌన్సి లర్ తోట లలితశారద, 20వ వార్డు కౌన్సి లర్ మొగిలి లక్ష్మి, పలువురు పోలీసు అధికారులతో పాటు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## డీఎస్‌పిని సన్మానించిన మున్సిపల్ పాలకవర్గం



<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>

ఇల్లెందు డిఎస్‌పి రమణమూర్తిని బుధవారం డీఎస్‌పి కార్యాలయంలో మున్సి పల్ పాలకవర్గం సన్మానించింది. డీఎస్‌పి రమణమూర్తికి కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డును ప్రకటించిన విషయం విధితమే. దానిని పురస్కరించుకొని మున్సి పల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు కౌన్సి లర్లు డీఎస్‌పిని శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు.

## సీతారామయ్యకు ఘన నివాళులు

<u>టేకులపల్లి, ప్రభాతవార్త:</u>



సీతారామయ్య దశాబ్దాల కాలం క్రితం దట్టమైన ఆటవి ప్రాంతమైన కొప్పురాయి గ్రామంలో ఉపాధ్యాయ బోదకూడిగా చేరి పిల్లలకే కాకుండా అక్కడ నివసిస్తున్న గిరిజనులకు గురువుగా మారి వారి జీవన శైలిలో మార్పులు తీసుకువచ్చిన మహానీయుడని పలువురు కొనియాడి ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బొప్పెన వెంకటేశ్వర్లు, జర గుట్టయ్య, కల్తి శ్రీను, సరస్వతి, పూనెం శ్రీలత, యువకులు ఈసాల రవిదోర పాఠశాల ఉపాధ్యాయులు బి. బాలాజీ, పీఆర్‌టియు జిల్లా ఉపాధ్యాక్షులు టి. రవీందర్, మండల అద్యక్షులు జి. మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎంపిపి



అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 17 ప్రభాతవార్త:
75వ ద్విసప్తాహ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రం అశ్వారావుపేటలో గల సిహెచ్‌సిలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ప్రారంబించారు. వజ్రోత్సవ వేడుకలను పురష్కరించుకొని వైద్యులు డాక్టర్ వెంకటేశ్వరావు, డాక్టర్ అనుదీప్‌ల ఆద్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా పలువురు పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఆదేశాలు, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు సూచనల మేరకు నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా రక్తదానం చేసిన వారికి లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో పండ్లు, జ్యూస్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపిడిఓ విద్యాధర్‌రావు, ఎస్‌ఐ చల్లా అరుణ, ఎంపిఓ సీతారామరాజు, లయన్స్‌క్లబ్ సభ్యులు కంచర్ల భాస్కరరావు, కొతారు చలపతిరావు, తెరాస నాయకులు యుఎస్ ప్రకాషరావు, శ్రీనివాసరావు, సంపూర్ణ, కళాశాల ప్రిన్సిపాల్ వి శేషుబాబు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేను సైతం వజ్రోత్సవాలలో!!

### కళారూపంతో దేశభక్తిని చాటుకున్న ఆర్టిస్ట్




అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త:
దేశవ్యాప్తంగా అత్యంత ఆదర్శనీయంగా, వైభవోపేతంగా జరుగుతున్న వజ్రోత్సవాలలో ప్రతీ ఒక్కరూ తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ తమ దేశభక్తిని చాటుకుంటున్నారు. అలాంటివారిలో పట్టణానికి చెందిన సీనియర్ ఆర్టిస్ట్ గడగమ్మ భూపతిరాజు పట్నాయిక్ తనవంతు బాధ్యతగా వజ్రోత్సవ వేడుకల ఆవశ్యకతను, విశిష్టతను తెలియజేస్తూ తన ఇంటిగోడపై తనకున్న నైపుణ్యంతో జాతీయతను చాటుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులు ఆ కళాకారున్ని అభినందించారు. నేనుసైతం వజ్రోత్సవాల్లో అంటూ తమకున్న దేశభక్తిని చాటిచప్పడంలో తమ కళల ద్వారా ఈ అంశాన్ని 75వ స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల సమయంలో ప్రదర్శింప చేయడం గర్వించదగ్గ విషయమని పలువురు పట్నాయిక్‌ని ప్రసంశించారు. అయితే కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు నగర పురవీధుల్లో సమాజాన్ని చైతన్య పరిచేలా అవగాహన చిత్రాలను కూడా ప్రదర్శించడం జరిగింది.

## మూడు ట్రాన్స్‌ఫార్మర్‌లు చోరీ

అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 17 ప్రభాతవార్త:



అశ్వారావుపేట మండలంలో మూడు ట్రాన్స్ ఫార్మర్‌లు చోరీకి గురైనట్లు లైన్ ఇన్‌స్పెక్టర్ గంట వెంకటేశ్వర్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని గంగారం, పేటమాలపల్లి, భద్రాచలం రోడ్‌లోని 3వ కిలోమీటర్ రాయి వద్ద గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్ళారని అన్నారు. ఈ విషయంపై పోలీస్‌లకు ఫిర్యాదు చేయడం జరిగిందని కావున రైతు సోదరులు ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్‌లు ఎవరిదగ్గరైనా అనుమాన్పదంగా కనబడితే విద్యుత్‌శాఖకు గాని, డయల్ 100కు గాని సమాచారం ఇవ్వాలని కోరారు. అదే విధంగా రైతులు కూడా తమ ట్రాన్స్‌ఫార్మర్‌లను జాగ్రత్తగా చూసుకోవాలని పేర్కొన్నారు.

## డివిజనల్ స్థాయి పోటీల్లో మండల విద్యార్థులు



దమ్మపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త:
వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడాపోటీలకు మండల విద్యార్థులు వెళ్ళడం జరిగింది. బుధవారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరుగుతున్న డివిజనల్ స్థాయి పోటీలకు దమ్మపేట మండలం నుండి మహిళల వాలీబాల్ జట్టు, బాలుర వాలీబాల్ జట్టు పంపారు. ఈ సందర్భంగా వీరికి ఎంఇఓ కీసరి లక్ష్మి, ఎంపిడిఓ చంద్రశేఖర్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఎ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల కీర్తిని జిల్లాస్థాయిలో చాటాలి



అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త:
క్రీడల్లో మండల కీర్తిని జిల్లాస్థాయిలో చాటాలని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి అన్నారు. బుధవారం స్థానిక గుడ్‌న్యూస్ పాఠశాలలో వజ్రోత్సవ వేడుకలను పురష్కరించుకొని మండల స్థాయి పాఠశాలల విద్యార్థుల క్రీడలను నిర్వహించగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అశ్వారావుపేట మండలంలో క్రీడలకు మంచి ప్రాదాన్యత ఉందని ఇక్కడనుండి జాతీయ స్థాయిలో నైపుణ్యత ప్రదర్శించిన విద్యార్థులు కూడా ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని జిల్లా స్థాయిలో పేరుతేవాలని అన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ చల్లా ప్రసాద్ మాట్లాడుతూ వజ్రోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించే ఈ క్రీడలను విద్యార్థులంతా తమశక్తివంచన లేకుండా క్రీడల్లో పాల్గొని మండల స్థాయి, జిల్లా స్థాయిలో రాణించాలని కోరారు. అనంతరం ఎంపిపి, ఎంపిడిఓ విద్యాధర్‌రావులు కబడ్డీ ఆటలో పాల్గొని విద్యార్థుల్లో ఉత్సాహాన్ని కలిగింపచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సీతారామరాజు, మండల క్రీడాపోటీల కన్వీనర్ పి శ్రీనివాసరావు, పిఇటిలు మల్లేష్, రవి, హిమాయత్, కుమారి, ప్రమీలారాణి, కమల, ప్రేమారాణి, గుడ్‌న్యూస్ పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజన కార్మికులకు బిల్లులు చెల్లించాలి



అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 17 ప్రభాతవార్త:
ప్రభుత్వ పాఠశాలలో వంటచేసే మధ్యాహ్నభోజన కార్మికులకు పెండింగ్ వేతనాలను, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో మధ్యాహ్నభోజన కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు వంట బిల్లులు, కోడిగ్రుడ్డు బిల్లులు, వేతనాలు విడుదల చేయకపోవడం అన్యాయమని అన్నారు. వారి సమస్యలు పరిష్కరించలని ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోకపోవడం అన్యామన్నారు. వెంటనే గ్యాస్, కోడిగ్రుడ్డుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కనకమ్మ, సీత, యామిని, బాగ్యలక్ష్మి, నాగదుర్గ తదితదిరులు పాల్గొన్నారు.




## పిహెచ్‌సిలో రక్తదాన శిబిరం

దమ్మపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త:



స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురష్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు దమ్మపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆరోగ్య కేంద్ర ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలువురు ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగింది. పిహెచ్‌సి వైద్యుల పర్యవేక్షణలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఎంపిఓ కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్‌లు, మండల పరిషత్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు మండల స్థాయి పోటీలు

దమ్మపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త:



75వ స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురష్కరించుకొని మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి పోటీలను నిర్వహించడం జరిగింది. బుదవారం జరిగిన ఈ కార్యక్రమంలో



విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు, వ్యాస రచన పోటీలు, దేశభక్తి గేయాలు ఆలపించే పోటీలను, వకృత్వ పోటీలను, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటేషన్స్ నిర్వహించారు. పలువురు విద్యార్థిని, విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబర్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని కీసరి లక్ష్మి, హైస్కూల్ హెచ్‌ఎం ఎస్‌కె మస్తాన్ అలీ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దాడిని ఖండించిన బిజెపి నాయకులు

దమ్మపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త:



ఈనెల 15న జనగామ జిల్లా దేవరగుప్పలో జరుగుతున్న ప్రజా సంకల్పయాత్ర మీద టిఆర్ఎస్ గూండాలు దాడిచేయడాన్ని బిజెపి నాయకులు ఖండించారు. బుధవారం దమ్మపేటలో జరిగిన సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొలికపోగు ముసలయ్య మాట్లాడుతూ బిజెపి ప్రజా సంకల్ప యాత్రలో బిజెపికి, బండి సంజయ్‌కు వస్తున్న ప్రజాధరణను ఓర్చుకోలేని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ విధంగా దాడులు చేస్తున్నారని అన్నారు. ఇటువంటి దాడి హేయమైన చర్య అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బాణోత్ నందానాయక్, ఎస్‌కె బాజీ, పసుమర్తి పుల్లారావు, శ్రీనివాస్‌గౌడ్, సీతారాములు పాల్గొన్నారు.

# రక్తదానం శిబిరాన్ని ప్రారంభించిన రాములునాయక్

*వైరా,ఆగస్ట్17,ప్రభాతవార్త:*
భారతావని 75 సంవత్సరాల వజ్రోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు8 నుండి 22 వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా బుధవారం నియోజకవర్గ పరిధిలోని వైరా మున్సిపాల్ కమీషనర్, ఎంపిడివో వెంకటపతిరాజు అధ్యక్షతన వైరా స్పెషల్ ప్రోగ్రాం ఆఫీసర్ కనకరత్నం పర్యవేక్షణలో వైరా ప్రభుత్వ ఆసుపత్రి నందు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి లయన్స్‌క్లబ్ వారు, రెవెన్యూ డిపార్ట్‌మెంట్, వైరా మున్సిపాలిటీ వారు, పోలీస్ డిపార్ట్‌మెంట్, ప్రజాప్రతినిధులు, మీడియా, స్థానిక ప్రజలందరూ సహకారం అందించారు. మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రాములునాయక్ మాట్లాడుతూ ఎంతోమంది రక్తం చిందించి ఈ వజ్రోత్సవాలు జరుపుకోవడానికి వారి యొక్క ప్రాణాలను బలిదానం చేశారని, అలాంటి ప్రాణాలను కాపాడుకోవడానికి ఈనాడు వారు అందించిన స్వతంత్ర స్ఫూర్తికి గుర్తుగా రక్తదానం చేసి మనమందరం కూడా ఎంతోమంది ప్రాణాలు కాపాడుకోవడానికి ద్రోహం చేస్తుందని కొనియాడుతూ రక్తదానం చేయమని పిలుపునిచ్చారు. ఈ పిలుపు అందుకని వచ్చినటువంటి రక్త ధాతలకు ప్రతిఒక్కరికి





ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మున్సిపాల్ కమీషనర్, డాక్టర్స్‌ని, వైరా లయన్స్‌క్లబ్ వారిని, రెవెన్యూ సిబ్బందిని, పోలీస్ డిపార్ట్‌మెంట్ వారిని, సిబ్బందిని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైరనమన్ బిడికె.రత్నం, స్పెషల్ ప్రోగ్రామం ఆఫీసర్ కోటిరత్నం, డాక్టర్ నాగరాజు, లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, ఎంపిపి వేల్పుల పావని, బాణాల వెంకటేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, మోహన్‌రావు, మోటపోతుల సురేష్, పోలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**120 మంది రక్తదానం**

వజ్రోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి వైరా మండలం, పట్టణం నుండి దాదాపు 120 మంది రక్తదానం చేశారు. ఒకనక మనిషి నుండి 250 మిల్లీ లీటర్ల రక్తం సేకరించారు. రక్తదానం చేసిన వారికి వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు, జ్యూస్ అందించారు. ఈ సందర్భంగా మున్సిపాల్ కమీషనర్ వెకంటపతిరాజు మాట్లాడుతూ 8వ తారీఖు నుండి వైరా లయన్స్‌క్లబ్ సభ్యులు అందరూ విధిగా వజ్రోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని భాగస్వామ్యం అవుతున్నారని సభ్యులను డాక్టర్ కాపా మురళీకృష్ణకు ఆయన అభినందనలు తెలియజేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి మున్సిపాల్ కమీషన్ వెంకటపతిరాజు ప్రశంసా పత్రాలు అందజేశారు. రక్తదాన శిబిరంలో క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, లగడపాటి ప్రభాకర్, వుంద్రు శ్యామ్‌బాబు, ఏడునూతల బుచ్చిరామారావు, చింతలపాటి వెంకటేశ్వర్లు, గ్రేట్ విజన్ క్లబ్ సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, కోశాధికారి కిషన్‌రాయ్, సూతకాని శ్రీకాంత్, ఉయ్యూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పది

*కారేపల్లి, ఆగష్టు 17, ప్రభాతవార్త*



భారత స్వాతంత్ర్య 75వ దినోత్సవంలో బాగంగా ఖమ్మంలో డిఎస్‌వివిపి జిల్లా ప్రదాన ఆసుపత్రిలో జరిగిన రక్తదాన శిబిరంలో కారేపల్లి ఎస్‌ఐ కుశకుమార్ పాల్గొన్నారు 75వ స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా కారేపల్లిలో నిర్వహించాల్సిన రక్తదాన శిబిరాన్ని ఖమ్మంకు మార్చారు. పంచాయతీ కార్యదర్శులు, యువకులు, రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదని, ప్రమాదసమయంలో ఎంతో మంది ప్రాణాలను కాపాడేందుకు రక్తం అవసరం ఉంటుందన్నారు యువకులు, విద్యావంతులు రక్తదాన శిబిరంలో పాల్గొనాలని కోరారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న సుక్కును ఆదుకోండి

*కారేపల్లి, ఆగష్టు 17, ప్రభాతవార్త*



సింగరేణి మండలం కొత్తతండాకు చెందిన తేజావత్ సుక్కు అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో దాతలు ఆదుకోవాలని కుటుంబసభ్యులు కోరుతున్నారు. 4 ఏళ్ల క్రితం రహదారి ప్రమాదానికి గురైన సుక్కు మూత్రనాళాలు దెబ్బతినటంతో కృత్రిమ పద్దతిలోనే మూత్ర విసర్జన చేయాల్సి వస్తుందన్నారు ఈ క్రమంలో కుటుంబ పరిస్తితి ఇబ్బందికరంగా మారిందని, దిక్కుతోచని స్తితిలో ఎవరైనా అన్నం పెడితే జీవనం సాగిస్తున్నారు ప్రతి వారం ఖమ్మం వెళ్లి చికిత్స చేయించుకునేందుకు దారి ఖర్చులకు కూడా డబ్బులు లేక అవస్తలు పడుతున్నారని చెప్పారు. దాతలు ఎవరైనా 88972 15144 నెంబర్‌కు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా ఆర్దిక సహాయం చేయాలని కుటుంబసభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు

## మరణించిన పలువురికి మదన్‌లాల్ నివాళి



*వైరా,ఆగస్ట్17,ప్రభాతవార్త:*
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో దేవిశెట్టి సైదులు తల్లి దేవిశెట్టి అన్నపూర్ణమ్మ(82) అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ బుధవారం వైరా వచ్చి అన్నపూర్ణమ్మ భౌతికఖాయం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నపూర్ణమ్మ కొడుకు దేవిశెట్టి సైదులు, మనువడు మణిదీప్‌ను మదన్‌లాల్ పరామర్శించారు. 4వ వార్డులో సంపసాల నాగమ్మ(65) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మదన్‌లాల్ అక్కడికి వెళ్లి నాగమ్మ భౌతికఖాయం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. నివాళి అర్పించిన వారిలో పుప్పాల అనంతరామయ్య, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, మూల దుర్గాప్రసాద్, వల్లపు రాము, కారుకొండ బోస్, తోటకూర వీరబాబు, ముదిగొండ పుల్లయ్య, బత్తుల వెంకటేష్ ఉన్నారు.

## నూతన వరుడుని ఆశీర్వదించిన మదన్‌లాల్



*వైరా,ఆగస్ట్17,ప్రభాతవార్త:*
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో బుధవారం జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ నూతన వరుడు అయిన ఈర్ల శ్రీను, రమణ దంపతుల కుమారుడు ఈర్ల చిన్నిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, మూల దుర్గాప్రసాద్, వల్లెపు రాము, బత్తుల వెంకటేష్, కారుకొండ బోస్, ఈర్ల రాములు, ఆంజనేయులు, ఏడుకొండలు, బాలయ్య పాల్గొన్నారు.

## భద్రాచలం - దుమ్ముగూడెం రహదారి సౌకర్యం మెరుగుపరచాలి




*దుమ్ముగూడెం,ప్రభాతవార్త :*
తరుచూ వస్తున్న వరదలకు భద్రాచలం - చర్ల రహదారిపై గోదావరి వరద చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, రోడ్డుపైకి వరద చేరిన ప్రాంతాలలో పడవలను ఏర్పాటు చేసి ప్రయాణికులు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద నాయకులు సాయన్న, వీరభద్రం డిమాండ్ చేశారు. అత్యవసర పరిస్థితులు, నిత్యావసర సరుకులు వరదల సమయంలో సామాన్య ప్రజలకు అందడం లేదని, వరద చేరిన రహదారుల వద్ద పడవల సౌకర్యాన్ని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. తూరుబాక, బండారుగూడెం గ్రామస్తులకు వరద సహాయం అందలేదని, గ్రామాలలో వైద్యశిభిరాలు నిర్వహించి సీజనల్ వ్యాధులను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

*దుగ్గొండి, ఆగస్టు 17, ప్రభాతవార్త*
ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకు అతీతంగా అభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బుదవారం రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒడ్డరి కాలనిలో నిన్నటి వర్షానికి చిత్తడిగా మారుతున్న రోడ్డును పరిశీలించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు రోడ్డు మరమ్మత్తులతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో పనులు చేస్తున్నారన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో 2004లో అభివృద్ధి కనిపిస్తుందన్నారు. పాలకులు 8 సంవత్సరాలు అధికారంలోకి వచ్చి ఏమి అభివృద్ధి జరగలేదన్నారు. గ్రామాల్లో రోడ్లను ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాగా మృతుల కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో గడ్డమీది విజయ్ మృతిచెందారు. బీసీ కాలనికి చెందిన కోటి మృతిచెందారు. మృతుల కుటుంబాలను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సహాయం అందజేశారు.

## పొంగులేటి కూతురు రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న మదన్‌లాల్



*వైరా,ఆగస్ట్17,ప్రభాతవార్త:*
ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూతురు స్వప్నిరెడ్డి, అల్లుడు అర్జున్‌రెడ్డి రిసెప్షన్ కార్యక్రమం ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్ సమీపంలో జరిగింది. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ నూతన దంపతులు అయిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూతురు స్వప్నిరెడ్డి, అల్లుడు అర్జున్‌రెడ్డిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బానోతు రవిప్రకాష్, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, బోడపోతుల బాబు, బాలాజి, మల్లేష్‌యాదవ్, పాముల వెంకటేశ్వర్లు, చల్లా నర్సింహారావు, కారుకొండ బోస్ తదితరులు పాల్గొన్నారు.

# విలేకరి కుమార్తె వివాహ వేడుకలకు హాజరైన తుమ్మల, ఎమ్మెల్యేలు



సత్తుపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త: సత్తుపల్లి వార్త స్టాఫ్ రిపోర్టర్ చక్రపు త్రిమూర్తులు, సుమతి దంపతుల కుమార్తె సరిత మరియు వరుడు చంద్రశేఖర్ వివాహ వేడుకమండలంలోని గంగారం వాసు గార్డెన్ పంక్షన్ హాలులో బుధవారం జరిగింది. ఈ వివాహ వేడుకలకు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు, మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, డీసీసీబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్యలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు షిర్డీ సైకిల్ స్వామి, దమ్మపేట గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రేమ్ గురూజీలతో దమ్మపేట జెడ్పిటీసీ పైడి వెంకటేశ్వరరావు, దమ్మపేట వైస్ ఎంపీపీ ధార మల్లిఖార్జునరావు, మాజీ ఆత్మ చైర్మన్ కేవి మరియు సత్తుపల్లి టీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజులతో పాటు ప్రముఖులు హాజరై నూతన వధూరులు సరిత , చంద్రశేఖర్‌లను ఆశీర్వదించారు.

## ఓసీ ప్రభావిత గ్రామస్థులకు టార్పలిన్‌లు పంపిణీ



సత్తుపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త: సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్టు ప్రభావిత గ్రామాలైన ఎస్సీ, బీసీ కాలనీ వాసులకు రూ. 6.50 లక్షల విలువగల టార్పలిన్‌లను కొత్తగూడెం ఏరియా సింగరేణి జీఎం సీహెచ్. నర్సింహారావు చేతుల మీదుగా 208 కుటుంబాలకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ బాధిత కుటుంబాలు టార్పలిన్‌లను సధ్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కిష్టారం సర్పంచ్ చెట్టుమాల రేణుక ఉత్తమ అవార్డు అందుకున్నం దుకుగాను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. గ్రామానికి మునుముందు మరిన్ని సేవలు అందించాలని గ్రామాభివృద్ధికి కృషిచేయాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం కృష్ణయ్య, పీఓ ఎంవి. నర్సింహారావు, ఏరియా ఇంజనీర్ రఘురామ్‌రెడ్డి, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, కిష్టారం మేనేజర్ మొక్కపాటి వెంకటేశ్వరరావు, కిష్టారం పిఇ మాధవరావు, రక్షణ అధికారి గోపి, కిషోర్,, ఎంపీటీసీ కె. సునిత రాజు, టిబిజికెఎస్ విజయ్ సంధీప్, కిష్టారం ఎస్సీ, బీసీ కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో సమస్యలను పరిష్కరించాలి

నర్సంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త

మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలల, కళాశాలలో నెలకొన్న సమస్యలను, దరిద్రరేఖకు దిగువనున్న విద్యార్థినిలకు తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థులకు అడ్మీషన్ అవకాశం కల్పించాలని ఎబిఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, యూఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపేట రిజినల్ కోఆర్డినేటర్ రామ్‌సింగ్ గార్ల ద్వారా తెలంగాణ జ్యోతిరావుపూలే గురుకుల కార్యదర్శికి వినతిపత్రం అందిం చారు. బొట్ల నరేష్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల కళాశాలల ప్రారం భమై రెండునెలలు గడుస్తున్నప్పటికి వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఉన్న మహాత్మజ్యోతిరావుపేట గురుకుల పాఠశాలలో అనేక సమస్యలతో సతమతమవుతూ విద్యను అభ్యసించే పరిస్థితి నెలకొందన్నారు. గురుకుల పాఠశాలలో ఇప్పటి వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు పంపిణి చేయకపోవడంతో విద్యార్థులు విద్యనుఏ విధంగా కొనసాగిస్తారని అన్నా రు. మరో దిక్కు వరంగల్ జిల్లాలోని మహాత ్మ జ్యోతిరావుపేట గురుకులం పాఠశాలలోసొంత భవనాలు లేక అద్దె భవనంలో సౌకర్యాలు లేకపోవ డంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి

## పంటల నమోదు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

కల్లూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త



వ్యవసాయ భూములలో పంటలను పండించే పలు రకాల పంటలను సర్వే నెంబర్ల ప్రకారం ఆన్‌లైన్‌లో పొందుపరచాలని సత్తుపల్లి ఏడిఏ నరసింహారావు ఏఈఓలను కోరారు. కల్లూరు రైతు వేదికలో బుధవారం కల్లూరు, సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలాలకు చెందిన ఏఓలు, ఏఈఓలతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ వరకు సాగర్, చెరువులు, కుంటలు, బోర్ బావులు, ఆయకట్టులలో సాగవుతున్న మొక్కజొన్న, మిర్చి, పెసర, మినుము, కంది, కూరగగాయలు, మామిడి, సుబాబులు, సీతాఫలం తదితర పంటల వివరాలను ఆయా సర్వే భూములకు వెళ్ళి రైతులతో మాట్లాడి ఆన్‌లైన్లో పొందుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రూప, శ్రీనివాసరావు, రామ్మోహన్ ప్రసాద్ రాజు, నాలుగు మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ సాంకేతిక అధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



కల్లూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త

పారిశుద్ధ్య కార్యక్రమాలపై పట్టణ, పల్లెల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కల్లూరు డివిజనల్ పంచాయితీ అధికారి ప్రభాకర్‌రావు పంచాయితీ కార్యదర్శులు, సిబ్బందిని కోరారు. బుధవారం కల్లూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు నెలల పాటు మండలంలో అన్ని గ్రామపంచాయితీలో వారానికి రెండు సార్లు డ్రై డే, ఫ్రైడే కార్యక్రమాలు, దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమాలు ప్రతి గ్రామపంచాయితీలలో 300 ఆయిల్ బాల్స్ సిద్దంగా ఉంచాలని, ప్రతి నెలలో మూడు సార్లు మంచినీటి పథకాలను శుభ్రం చేయాలని, క్రీడా ప్రాంగణాలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని, గేట్ వాల్స్, మంచినీటి చాంబర్లు నీరు నిల్వ లేకుండా ఉంచాలని, ఈ నెల 21వ తేదీన పది వేల మొక్కలు నాటేందుకు గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు సిద్దంగా ఉండాలని పంచాయితీ కార్యదర్శులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతి అధికారి వీరస్వామి, ఈజీఎస్ ఏపిఓ హేమమాలిని, సాంకేతిక అధికారి పుల్లారావు, పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జూట్‌సంచుల వితరణ

తల్లాడ, ఆగస్టు 17, ప్రబాతవార్త

తల్లాడ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దగ్గుల రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం తల్లాడ ఎస్‌సి కాలనీలో పరా ్యవరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ కవర్లు వాడవద్దు అని క్లాత్ సంచులు వితరణచేసారు ఈ కార్య్రమంలో అధ ్యక్షులు మాటా ్లడుతూ ప్లాస్టిక్‌ను నిషేదిఇంచి పర్యావరణాన్ని కాపాడుకోవాలని దానిలో భాగంగా ఈ క్లాత్‌సంచులు ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆర్‌సి ధారా శ్రీనివాసరావు, డిసి పులబాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## గాయకుడు రాజేందర్‌కు ఘన సన్మానం

చెన్నారావుపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన కవి గాయకుడు పడిదెం రాజేందర్‌కు ఘన సన్మానం జరిగింది. ఇటివలే తల్లి ఓ భారతమాత బానిస సెంకెళ్లతో బరించారు గుండెకోత అనే శీర్షికతో రాజేందర్ కవిత్వం రాశారు. ఇందుకు భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, అడీషనల్ కలెక్టర్ దివాకర్,జెడి స్వర్ణలత చేతుల మీదుగా సన్మానం పొంది ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆయన రాసిన కవిత్వాల పట్ల వారు సంతోషం వ్యక్తం చేసి అభినందించారు.

## దళిత విద్యార్థి హత్యపై స్పందించని కేంద్ర ప్రభుత్వం

నర్సంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త

ప్రధాని నరేంద్రమోడి దళిత చిన్నారి హత్య సంఘటనపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా స్పందనే లేదని మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ అన్నారు. బుదవారం మాట్లాడుతూ రాజస్థాన్‌లో ఓ దళిత విద్యార్థిని కొట్టి అతని చావుకు కారణమైన అగ్రకుల ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలని విద్యార్థి ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మేఘవాల్(9) మరణం అగ్రకుల దుహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు.




## ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమి స్వాధీనం



పెనుబల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త :: జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రైవేట్ వ్యక్తుల ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిని రెవిన్యూ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. పెనుబల్లి మండలం, చింతగూడెం రెవిన్యూలోని సర్వే నెంబర్ 71/3, 71/4లలో ఉన్న 3 ఎకరాల 20 కుంటల భూమిని తహశీల్దార్ రమాదేవి ఆదేశాలతో ఆర్ఐ శ్రీనివాస్ ఆక్రమణలో ఉన్న భూమిని స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డును పెట్టారు. ప్రభుత్వ స్వాధీనం చేసుకున్న ఈ భూమిలో ప్రైవేట్ వ్యక్తులు ఎవరైనా ఆక్రమించాలని చూస్తే చట్టరీత్యా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పెనుబల్లి ఏరియా వైద్యశాలలో రక్తదాన శిబిరం



పెనుబల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త :: స్వాతంత్ర్య భారత్ వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం పెనుబల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ ఎంపిడిఓ మహాలక్ష్మి, తహశీల్దార్ రమాదేవి, ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ రమేష్, హాస్పటల్ సిబ్బంది, మండల ఎంపిపి లక్కినేని అలైఖ్య వినీల్, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, మండల టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రసాద్, టీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొత్తగుండ్ల అప్పారావు, ప్రజాపత్రినిధులు, మండల ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు కనగాల సురేష్‌బాబు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మందడపు అశోక్‌కుమార్, వియం. బంజర్ ఎంపిటిసి వంగా ఝాన్సీ నిరంజన్ గౌడ్, గ్రామ పంచాయితీ సర్పంచ్ భూక్యా పంతులి, మండల టీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి వంగా నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లంకాసాగర్ ప్రభుత్వాసుపత్రిలో "శ్రీ వాహిని" రక్తదానం




పెనుబల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త :: సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపు మేరకు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం తిరువూరు శ్రీ వాహని ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 75 ప్యాకెట్ల రక్తదానం చేసి లంకాసాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి అందజేశారు. డాక్టర్ శాంతారాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

# వర్గ పోరాటాలను ఉద్ధృతం చేయాలి: బండి

*నేలకొండపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:*

వర్గ పోరాటాలను ఉదృతం చేయాలని సిపిఎం జిల్లా నాయకుడు బండి రమేష్ వెల్లడించారు. బుధవారం మండ్రాజుపల్లి గ్రామం నందు సిపిఎం మండల కమిటి సభ్యులు, శాఖా కార్యదర్శుల సమావేశం సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమా వేశంలో బండి రమేష్ మాట్లాడుతూ వర్గ పోరా టాల ద్వారానే సిపిఎం పార్టీ పునాదిని పెంచుకోవాలని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యల పై అధ్యయనం చేస్తూ ప్రజా పోరాటాలు నిర్మించాలని ఆయన చెప్పారు. ప్రభుత్వాలు ప్రజ లకు ఇచ్చిన హామీలను



అమలు చేయక పోవడంతో గత ఎనిమిదేళ్ళుగా గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన చెప్పారు. అర్హులైన పేద ప్రజలకు సొంతింటి కల ఏమాత్రం నెరవేరలేదని ఆయన చెప్పారు. ప్రభుత్వ పధకాలు ప్రజలకు అందటం లేదని ఆయన అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీల రేట్లు పెంచాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం నాయకులు నందిపాటి మనోహర్, ఏటుకూరి రామారావు, రచ్చా నర్సింహరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, భూక్య కృష్ణ, కట్టెకోల వెంకన్న, మారుతి కొండలరావు, పెద్దిరాజు నర్సయ్య, ఇంటూరి అశోక్, సిరికొండ ఉమామహేశ్వరీ, బెల్లం లక్ష్మీ, శీలం అప్పారావు, బండి రామ్మూర్తి, ఏలూరి రంగారావు, షేక్.మజీద్, దేగల వెంకటేశ్వరరావు, బలుసు ప్రమీల, ఎలమద్ది లెనిన్, దండా సూర్యనారాయణ, శ్రీదేవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు తదితరులు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థికి నీళ్లు తాగే హక్కు లేదా

*తిరుమలాయపాలెం ప్రభాతవార్త*

75 సంవత్సరాల స్వాతంత్ర భారతంలో దళితులకు అడుగడుగునా అవమానాలు ఎదురవుతూనే ఉన్నాయని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కూరపాటి సునీల్ మాదిగ అన్నారు. రాజస్థాన్ రాష్ట్రంలో ఇంద్రకుమార్ మేఘవల్ అనే దళిత విద్యార్థి మంచినీళ్ల తాగాడని హింసించి కొట్టి చంపిన ఉపాధ్యాయిని వెంటనే శిక్షించాలని ఆయన అన్నారు. దళిత విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయిని శిక్షించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ సూచన మేరకు బుధవారం మండల పరిధిలోని పిండిప్రోలు జూనియర్ కళాశాల ఎదుట ఇంద్రకుమార్ మేఘవల్ విద్యార్థికి నివాళులర్పించి



నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కూరపాటి సునీల్ మాదిగ మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర భారతంలో ఎక్కడో ఒకచోట ఇప్పటికీ దళితులపై దాడులు జరుగుతున్నాయని, దళితుల పట్ల పాలక ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 75 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకలు జరపటం వలన ఒరిగేది ఏమీ లేదని భారతదేశానికి రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని సరిగా అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి. సీనియర్ నాయకులు చింతిరాల నాగభూషణంమాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు పగిడిపల్లి బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు పొలేపొంగు రాంగోపాల్ మాదిగ పిండిప్రోలు గ్రామ నాయకులు కిన్నెర రమేష్మాదిగ, ఎమ్మెస్ఎఫ్ నాయకులు వినయ్ మాదిగ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పొంగులేటి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు భారీగా తరలిన టీఆర్ఎస్ శ్రేణులు

*కామేపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం నుండి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూతురు సప్నిరెడ్డి వివాహ రిసెప్షన్‌కు డీసీసీబీ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో వివిధ వాహనాలలో ,మోటార్ సైకిళ్ళపై 5వేల మందికి పైగా టీఆర్ఎస్ శ్రేణులు,పొంగులేటి అభిమానులు,ప్రజాప్రతినిధులు,అన్ని వర్గాల ప్రజలు బుధవారం భారీగా తరలివెళ్ళారు.వారిని రిసెప్షన్ వేదిక వద్ద మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సాధారంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కీసర విష్ణువర్ధన్‌రెడ్డి,షేక్ ఫత్తే అహ్మద్, ఎంపీపీ బానోత్ సునీతరాందాస్,ఎంపీటీసీ బి.సునీత లక్ష్మీనా రాయణ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు



పాటిబండ్ల ప్రసాద్, లంబాడా హక్కుల పోరాట సమితిమండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబునాయక్, వ ఋ త్తి బో ం ఋ న్ రామ్మూర్తి, కొనకంచి శంకర్, ఎస్‌కె నాగులమీరా, నాగరాజు, లక్ష్మీనారాయణ, నాగశంకర్, మండల ప్రజా ప్రతినిధులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.అదే విధంగా ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, కొమ్మినేపల్లి సర్పంచ్ మూడ్ దుర్గాజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.నూతనవధూవరులను ఆశీర్వదించారు.పొంగులేటి విందు భోజనంను ఆరగించారు.

## ఫొటోగ్రాఫర్లకు వృత్తి నైపుణ్య శిక్షణ

*తిరుమలాయపాలెం ఆగస్టు 17 ప్రభాతవార్త*

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం ఆగస్టు 19న సందర్భంగా ఫొటోగ్రాఫర్లకు జిల్లా కమిటీ వృత్తి నైపుణ్య శిక్షణతో పాటు ఫొటోగ్రాఫర్లు తీసిన ఛాయా చిత్రాలను ముఖ్యఅతిథిలుగా హాజరైన వారు ఛాయాచిత్రాలను తిలకించే విధంగా ప్రదర్శిస్తారని, ఫొటోలు తిలకించి దానిలో ఫొటో గ్రాఫర్లు తీసిన బెస్ట్ ఛాయాచిత్రాన్ని ఎంపిక చేసి బహుమతులు అందిస్తారని మండల ఫొటో గ్రాఫర్ల అధ్యక్షుడు బోడపట్ల సతీష్ గౌడ్ అన్నారు.

ఈనెల 19న ఖమ మ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో జరుగు వృత్తినైపుణ్య శిక్షణ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫొటోగ్రాఫర్లు పాల్గొంటారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న ఫొటోగ్రాఫర్లంతా శిక్షణ కార్యక్రమానికి హాజరై సీనియర్ ఫొటోగ్రాఫర్లు సూచనలు ఫొటోగ్రఫీలో ఉన్న మెళుకువలు నేర్చుకొని ఛాయాచిత్రాలను తీసి ప్రదర్శనలో తమ నైపుణ్యాన్ని తెలుపుకోవాలని ఆయన కోరారు. సకాలంలో హాజరుకావాలని ఈ సందర్భంగా మండల ఫొటోగ్రాఫర్లకు విజ్ఞప్తి చేశారు.

## పంటల నమోదును పర్యవేక్షించిన ప్రత్యేక అధికారి

*కామేపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో హైదరాబాద్ వ్యవసాయ కమిషనరేట్ ఆఫీస్‌కు చెందిన ప్రత్యేక అధికారి,డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బైరెడ్డి సింగారెడ్డి బుధవారం పర్యటించారు.మండల పరిధిలో పండితాపురం,లింగాల తదితర గ్రామాల్లో వ్యవసాయ విస్తరణాధికారులు ఏ విధంగా పంటలు నమోదు చేస్తున్నారనే అంశాన్ని స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

పలు సలహాలు,సూచనలు కూడా చేశారు.రైతులను పంటల పరిస్థితిని అడిగితెలుసుకుని అనుసరించాల్సిన మెళకువలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ వ్యవసాయ సంచాలకులు ఏ.శ్రీనివాసరావు,మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి, వ్యవసాయ విస్తరణాధికారులు ఎస్‌కె మున్ని, కె.ప్రతిభ, రైతులు ధయాకుల రామారావు, బొగ్గారపు అశోక్, నర్సింహారావు, మల్లెంపాటి రామారావు, అనుమంచినేని నర్సింహారావులు పాల్గొన్నారు.




## పంటల నమోదును పక్కాగా నిర్వహించండి



*నేలకొండపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:*

పంటల నమోదును పక్కాగా నిర్వహించాలని హైదరాబాద్ డిడిఏ, స్పెషలాఫీసర్ బైరెడ్డి సింగారెడ్డి వెల్లడించారు. బుధవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బోదులబండ, సింగారెడ్డిపాలెం, రాజేశ్వరపురం రెవెన్యూ గ్రామాల పరిధిలో సాగు అవుతున్న పంట నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బైరెడ్డి సింగారెడ్డి మాట్లాడుతూ ఏఇవోలు తప్పని సరిగా గ్రామాలలో పర్యటించాలని ఆయన చెప్పారు. గ్రామాలలో సర్వే నెంబర్‌ల వారీగా పంటల నమోదు చేయాలని ఆయన చెప్పారు. పంట రకాలు, పంట విస్తీర్ణం, నీటి సామర్థ్యం, పంట విత్తిన తేదీ వంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆయన అన్నారు. అదే విధంగా ఏఇవోలు ఈ నెలాఖరు వరకు పంటల నమోదు పూర్తి చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర, నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి ఎస్‌వికే నారాయణరావు, ఏఇవోలు బి.సాయినిఖిల, బి.అవినాష్, ఎం.దుర్గాభవాని, రైతులు పాల్గొన్నారు.

## 80 మంది రక్తదానం



*కూసుమంచి ఆగస్టు 17 ప్రభాతవార్త*

75 సంవత్సరాల స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా బుధవారం కూసుమంచి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారి, ఖమ్మం డిప్యూటీ డిఎంహెచ్ఒ రాంబాబు పర్యవేక్షణలో కూసుమంచి సర్పంచ్ చెన్న మోహన్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఇవాంజీలైన్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి క్యాంపు నిర్వహించారు. కాగా ప్రత్యేక శిబిరంలో 80 మంది రక్తదానం చేశారు. శిబిరంలో నేలకొండపల్లి తహశీల్దార్ జమలారెడ్డి, ఎంపివో శివలు రక్తదానం చేశారు. అనంతరం 40సార్లు కంటే ఎక్కువ రక్తదానం చేసిన ముగ్గురు వ్యక్తులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి, నేలకొండపల్లి, ఎంపిడిఒలు కరుణాకర్‌రెడ్డి, జమలారెడ్డి, కూసుమంచి తహశీల్దార్ మీనన్, కూసుమంచి, నేలకొండపల్లి ఎంపిఒలు రామచందర్‌రావు, శివలు అదేవిధంగా కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల సర్పంచులు, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



# కేవోసీలో బూడిదౌతున్న బొగ్గు..!!

- కోయగూడెం ఓసీలో విలువైన బొగ్గు బూడిదపాలు- ఏళ్ల తరబడి ఉన్న బొగ్గు కాలిబూడిదైన వైనం
- కాలిన బొగ్గును అంతర్గత రోడ్లకు గ్రావెల్‌గా వాడకం

<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>

సింగరేణి ఇల్లెందు ఏరియాలోని కోయగూడెం ఉపరితలగని-2 పిట్1లో బొగ్గు నిక్షేపాలు బూడిదయ్యాయి. విలువైన బొగ్గును సకాలంలో అమ్మక పోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తుంది. కోయగూడెం ఓసీలో ప్రవేటు కాంట్రాక్టర్ల కార్యాలయంకు వెళ్లే మార్గంలో బొగ్గు నిల్వలను సింగరేణి అధికారులు





ఉంచారు. అది కోల్ అయినా, షేల్ అయినా సకాలం లో అమ్ముకుంటే సింగరేణి యాజమాన్యానికి తీసిన ఖర్చులైనా వచ్చేవి. అలా చేయక పోవడంతో మొత్తం నిల్వలు కాలి బూడిదయ్యాయి. పెద్ద గుట్టలుగా ఉన్న బొగ్గు నిక్షేపాలు లోలోపల కాలి ఎర్రని గ్రావెల్‌గా మారిపోయింది. అదే ప్రాంతంలో ఇప్పటికీ బొగ్గు తగలబడుతూనే ఉండటం విశేషం. ఆ కాలిపోయిన బొగ్గునే నిరంతర వర్షాలతో శిథిలమైన ఓసీలోని రహదారుల మరమ్మతులకు గ్రావెల్‌గా ఉపయోగించుకుంటున్నారు. ఇంత విలువైన బొగ్గు నిక్షేపాలపై యాజమాన్యం ఎందుకు అశ్రద్ద చూపిందనే అనుమానం వ్యక్తం అవుతుంది. వాస్తవంగా విలువైన బొగ్గు ఉంటే సకాలంలో సరైన ధరలు పలకక పోతే దానిపై మట్టి కప్పి బొగ్గును రక్షిస్తారు. ఆ తర్వాత అమ్మకానికి వస్తే మట్టిని తొలగించి అమ్మకం చేస్తుంటారు. అదే రీతిలో కోయగూడెం ఉపరితలగని-2, పిట్-2 తవ్వకం సమయంలో కూడా అప్పటి అధికారులు అదే రీతిలో చేశారని అంటున్నారు. కానీ ఇప్పుడు విలువైన బొగ్గును కాలిపోతుంటే చూస్తూ ఊరుకున్నారే తప్ప ఎందుకు రక్షించే చర్యలు చేపట్టలేక పోయారు. కరోనా తర్వాత విద్యుత్తు ఉపయోగాలతో పాటు ఇతర పరిశ్రమలకు బొగ్గు అవసరాలు తీవ్రంగా పెరిగాయి. అవసరాను గుణంగా ఉత్పత్తి కూడా నిరంతర వర్షాలతో తగ్గిందనే చెప్పొచ్చు. ఇలాంటి సమయంలో



అలాంటి నిల్వ బొగ్గు అమ్మకాలు చేస్తుంటారు. అలా చేయక పోవడంతో విలువైన లక్షల టన్నుల బొగ్గు, షేల్ కాని బూడిదైంది. అధికారులు మాత్రం విలువైన బొగ్గు నిక్షేపాలు కావని, పనికి రాని బొగ్గే అలా తగలబడి పోయిందని అంటున్నారు.

# అంగరంగ వైభవంగా జోనల్‌స్థాయి క్రీడా పోటీలు

<u>కల్లూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త</u>

కల్లూరులో జోనల్ స్థాయి ఆటల పోటీలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.

ఈ పోటీలలో 480 మంది క్రీడాకారులు, 50 మంది వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శికులు పాల్గొన్నారు. బాలి బాలికలకు కబడ్డి, కోకో, అతలిటిక్స్, 100 మీటర్లు, 200 మీటర్లు లాంగ్ జంప్, షార్ట్ జంప్ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు లయన్స్ క్లబ్ తరఫున షీల్డ్, మెడల్స్ అందజేశారు. క్రీడాకారులకు తోపుడు బండి ఫౌండేషన్ సాధిక్ అలి, నాయకులు కాటేపల్లి రజనీకాంత్ మిత్రులు భోజన సదుపాయం, మినరల్ వాటర్ సదుపాయం కల్పించారు. గెలుపొందిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపికచేసి ఈ నెల 19వ తేదీన ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే పోటీలలో పాల్గొననున్నారు.



**గెలుపొందిన జట్ల వివరాలు....**

వాలీబాల్ బాయ్స్ ఫస్ట్ ప్లేస్ వేంసూరు, సెకండ్ ప్లేస్ కల్లూరు మండలం, కోకో బాయ్స్ ఫస్ట్‌ప్లేస్ ఏన్కూరు మండలం, సెకండ్ ప్లేస్ వేంసూరు మండలం, కబడ్డి బాయ్స్ ఫస్ట్ ప్లేస్ కల్లూరు మండలం, సెకండ్ ప్లేస్ పెనుబల్లి మండలం, గర్ల్స్ రిజల్ట్స్ ఫస్ట్ ప్లేస్ కల్లూరు మండలం, సెకండ్ ప్లేస్ పెనుబల్లి మండలం, కబడ్డి గర్ల్స్ ఫస్ట్ ప్లేస్ పెనుబల్లి మండలం, సెకండ్ ప్లేస్ కల్లూరు మండలాలు విజేతలుగా నిలిచారు.



టోర్నమెంట్ కన్వీనర్ జి. మాధవ రావు, తోపుడు బండి ఫౌండేషన్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సాధిఖ్‌అలి పేద క్రీడాకారులకు రూ. 5 వేలు విలువచేసే స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ ఇంఛార్జి బొంతు శ్రీని వాసరావు, ఎస్టీఎఫ్ సెక్రటరి పివి. సత్యనారా యణరెడ్డి, టోర్నమెంట్ కోకో కన్వీనర్ టి. లక్ష్మినరసయ్య, నిర్వహణ కార్యదర్శి పివిఆర్. రాఘవయ్య, ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శికులు, పీడీలు, పీఈటిలు పాల్గొన్నారు.

# దోబూచులాడుతున్న గోదారమ్మ

**-ఉదయం వేగంగా పెరిగి రోజంతా నిలకడగా ఉండి రాత్రికి తగ్గుముఖం పట్టిన గోదావరి**

<u>బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::</u>

గోదావరి వరద మంగళవారం నుండి వేగంగా పెరిగి బూర్గంపహాడ్ మండలంలో రాత్రి నుండి 53 అడుగులు దాటి ప్రవహించింది. బుధవారం ఉదయంకు 54.6 అడుగులు వేగంగా పెరిగిన గోదావరి సాయంత్రం వరకు నిలకడగా ఉంది. కాగా మండలంలోని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అధికారులు అప్రతమత్తం చేశారు. రెండవ రోజు వరద ప్రవాహం ఉండడంతో మండల ప్రజలు మరలా ఇళ్ళు వదిలి వెళ్ళాల్సి వస్తుందేమోనని భయాందోళనతో రోజంతా గడిపారు. రాత్రికి గోదారమ్మ శాంతించడంతో మండల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.





## అటవీ భూముల్లో మళ్లీ ఘర్షణలు

**డోజర్లతో పంటలు ధ్వంసం**

**అటవీశాఖ అధికారులను అడ్డుకున్న పోడు రైతులు ఆరుగురిపై కేసులు నమోదు**



<u>కరకగూడెం,ప్రభాతవార్త:</u>

వానాకాలం సాగుకు సమయం ఆసన్నమైనందున పోడు వివాదాలు మళ్లీ తెరపైకి వస్తున్నాయి.పోడుభూముల క్రమబద్ధీకరణ దరఖాస్తులను పరిష్కరించకుండానే దానికి పూర్తి భిన్నంగా అటవీ సరిహద్దులను గుర్తించాలంటూప్రభుత్వం అంతర్గతంగా ఆదేశాలు ఇచ్చింది.దాంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలు చోట్ల రైతులు సాగు చేసుకుంటున్న భూములను అటవీశాఖ అధికారులు స్వాదీనం చేసుకుంటున్నారు.కందకాలు తవ్వి హద్దులు ఏర్పాటు చేస్తున్నారు.కరకగూడెం మండలం రేగళ్ల పంచాయతీలోని మద్రిమొదలు గ్రామం అటవీ ప్రాంతంలోని పోడుభూముల్లో కొందరుగిరిజన రైతులు పంట సాగుచేసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న అధికారులు సోమవారం డోజర్లతో వచ్చి పంటను ద్వంసం చేస్తుండగా అటవీశాఖ అదికారులకు,పోడు రైతులకు మద్య ఘర్షణ తలెత్తి ఉద్రిక్తతకు దారి తీసింది.మంగళవారం ఆరుగురు రైతులను రేగళ్ల అటవీశాఖ కార్యాలయానికి తరిలించి ఆరుగురిపై కేసు నమోదు చేసారని రైతులు చెబుతున్నారు.

**అటవీభూముల జోలికివస్తే కేసులు నమోదు చేస్తాం**

**జస్వంత్ ప్రసాద్ రేగళ్ల రేంజర్**



మద్రి మొదల గ్రామం శివారులోని రిజర్వుఫారెస్టులో రెండు సంవత్సరాల క్రితం అటవీ భూమిని సాగు చేసేందుకు ప్రయత్నించగా ఆప్రాతంలో అప్పుడు ట్రంచ్ తీసాం.ఇప్పుడు మళ్లీ అటవిని సాగు చేసేందుకు కొందరు పయత్నిస్తున్నారు.వద్దని నివారించినా అడ్డుకు నేందుకు ప్రయత్నించిన ఆరు గురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశాం.అటవీని నాశనం చేసినా,అటవీ భూముల జోలికి వచ్చినా అటవీహక్కుల చట్టం క్రింద కేసులు నమోదు చేస్తాం..

## పనిపట్ల అంకితభావం గల వ్యక్తి శ్రీదేవి



<u>తల్లాడ, ఆగస్టు 17, ప్రభాతవార్త</u>

తను చేస్తున్న పని పట్ల శ్రద్ధ, అంకితభావం ఉన్న వ్యక్తి మండల పంచాయతీ అధికారి శ్రీదేవి అని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు కొనియాడారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ బీమిరెడ్డి రవీంద్రారెడ్డి అధ్యక్షతన ఉత్తమ మండల పంచాయతీ అధికారిగా అవార్డు పొందిన కొండపల్లి శ్రీదేవి సన్మాన సభ జరిగింది. ఎంపిడిఓ మాట్లాడుతూ శ్రీదేవి సమయస్ఫూర్తిని, పని పట్ల ఆమెకున్న అంకితభావాన్ని ప్రశంసిసున్నట్లు చెప్పారు. శ్రీదేవి క్రమశిక్షణ, పట్టుదల గురించి ప్రత్యేకంగా ఎంపిపి దొడ్డా అభినందించారు. వారి కుటుంబనేపథ్యం కూడా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నదని, వారి తండ్రి స్వాతంత్ర్య సమరయోధు అని వారి భర్త వాలంటరీ రిటైర్‌మెంటు తీసుకున్న మిలటరి అధికారి అని గుర్తు చేసుకున్నారు . అవార్డు గ్రహీత శ్రీదేవి మాట్లాడుతూ 75 సంవత్సరాలు వజ్రోత్సవ వేడుకల తరుణంలో ఈ అవార్డు రావడం చాలా సంతోషాన్నిచ్చిందని ఇంకా ఉత్సాహంతో పనిచేయడానికి ఇది దోహదపడుతుందన్నారు అనంతరం ఎంపిపి శ్రీదేవిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రెడ్డం వీరమోహనరెడ్డి, ఎంఇఓ దామోదరప్రసాద్, ఎపివో కోటయ్య, వివిద గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాది హామీ ఫీల్డ్ అసిసె ంటులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు